


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శనివారం 10-1-2026 పేజీలు : 15

# నిధులు ఉన్న పనులు సున్నా..



గుట్టపైన ప్రధాన ఆలయంలోని మూలవిరాట్‌కు పూజలు చేస్తున్నట్లు అర్చకులు లక్ష్మణ్

పనుల ప్రారంభం వేళా ఏర్పాటు చేసిన శిలఫలకం

- పనులు నిలిచిపోయి సీసీ రోడ్డు వేయకుండా వదిలేసిన ఘాట్‌రోడ్డు-రామయ్యా..ఇదేమిటయ్యా.--దత్తాత దేవాలయంపై శీతకన్ను
- అభివృద్ధికి నోచుకోని మామిడిపల్లి రాములగుట్ట- నిధులు ఉన్న పనులు సున్నా
- ఘాట్‌రోడ్డు పనులు గాలికొదిలేసిన వైనం--పట్టించుకోని అధికారులు, పాలకులు

10

## కోరుట్లలో తుపాకుల కలకలం

- కోరుట్లలో ఎయిర్టెల్ ఉద్యోగులపై తుపాకులు,కత్తులతో బెదిరింపులు
- రూ. 10 లక్షల డిమాండ్,30 వేల వసూలు,ముగ్గురు అరెస్ట్
- ఎయిర్ గన్స్, తల్వార్ స్వాధీనం ఎస్పీ ఆదేశాలతో మెరుపు ఆపరేషన్
- భవిష్యత్‌లో బెదిరింపులకు పాల్పడితే పీడీ యాక్ట్ తప్పదని హెచ్చరిక
- ప్రధాన నిందితుడికి గుండె నొప్పి పేరిట హైడ్రామా - ఎయిర్టెల్ ఉద్యోగులను బెదిరించిన వీడియోలు వైరల్



**కోరుట్ల, జనవరి 09 ప్రజాజ్యోతిః** కోరుట్ల పట్టణంలో రెండు రోజులుగా'తుపాకులు..తల్వార్లలతో బెదిరించిన ఒక ముఠా గురించిన ఒక వార్తా కలకలం రేపుతోంది.! అయితే..కోరుట్ల పట్టణంలో వ్యాపార వర్గాలను భయభ్రాంతులకు గురిచేస్తున్న బెదిరింపు సంస్కృతిపై పోలీసులు కఠినంగా వ్యహరించారు. ఎయిర్టెల్ నెట్వర్క్ సర్వీసులు నిర్వహిస్తున్న ఉద్యోగులను తుపాకులు, కత్తులతో వీడియో కాల్ ద్వారా బెదిరించి భారీ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసిన ముగ్గురు వ్యక్తులను కోరుట్ల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.కోరుట్ల ఏరియాలో ఎయిర్టెల్ నెట్వర్క్ బిజినెస్ కొనసాగించాలంటే కోరుట్ల మొబైల్ అసోసియేషన్ పేరిట రూ.10 లక్షలు చెల్లించాల్సిందేనని, లేదంటే వ్యాపారం చేయనివ్వమని బెదిరింపులకు పాల్పడినట్లు బాధితులు ఫిర్యాదు చేశారు. తుపాకులు, కత్తులు చూపిస్తూ వీడియో కాల్ చేయడంతో భయాందోళనకు గురైన ఎయిర్టెల్ సిబ్బంది, ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్ ద్వారా రూ.30 వేల రూపాయలు పంపించినట్లు

మిగతా 13లో...

### కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు

## అండగా నిలిచిన ప్రజా ప్రభుత్వం

- నాడు తక్షణ సహాయం నేడు ఆర్థిక భరోసా
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి అడ్లూరికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం




**మల్యాల,జనవరి 8,ప్రజా జ్యోతి:** కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు ప్రజా ప్రభుత్వం అండగా నిలిచింది. కొండగట్టు హనుమాన్ విగ్రహం వద్ద గల దుకాణ సముదాయానికి గత నెలలో షాక్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం జరిగి లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగి వాటి యజమానులు కట్టుబట్టలతో రోడ్డు పాలు అయినా విషయం అందరికీ విధితమే. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి బాధితులను పరామర్శించి తక్షణ సహాయంతో పాటు అండగా ఉంటామని మాట ఇవ్వడం జరిగింది.

మిగతా 14లో...

# రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో సత్తా చాటిన ముస్తాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు



**ముస్తాబాద్, జనవరి 9( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల & జూనియర్ కళాశాల (బాలురు), ముస్తాబాద్ విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో వివిధ క్రీడల్లో పాల్గొని రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో విశేష ప్రతిభను కనబరిచారు. కబడ్డీ క్రీడలో అండర్--14 రాష్ట్ర స్థాయిలో 9వ తరగతి విద్యార్థి ఎం రంజిత్, అండర్--17 రాష్ట్ర స్థాయిలో బైపిసి మొదటి సంవత్సరం విద్యార్థి బి. విష్ణు వర్ధన్, అండర్--19 రాష్ట్ర స్థాయిలో ఎంపీసీ రెండో సంవత్సరం విద్యార్థి బి. భాను ప్రకాష్ పాల్గొని ప్రతిభ చూపారు. జూనియర్ విభాగంలో బి. భాను ప్రకాష్, రాంచరణ్, బి. విష్ణు వర్ధన్ పాల్గొనగా, సబ్--జూనియర్ విభాగంలో బైపిసి మొదటి సంవత్సరం విద్యార్థి బి. విష్ణు వర్ధన్ హరియాణాలో జరిగిన జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్నారు. అలాగే భద్రాచలం--కొత్తగూడెం వేదికగా జరిగిన అండర్--17 జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో బి. విష్ణు వర్ధన్ ప్రస్తుతం ప్రతిభతో రాణిస్తున్నారు. వాలీబాల్ క్రీడలో అండర్--14 రాష్ట్ర స్థాయిలో 9వ తరగతి విద్యార్థి ఎం . శ్రీహరి, 8వ తరగతి విద్యార్థి శివాజీ, అండర్--17 రాష్ట్ర స్థాయిలో ఎం పి సి మొదటి సంవత్సరం విద్యార్థి కె . భరత్ పాల్గొని ప్రతిభ కనబరిచారు. హ్యాండ్‌బాల్ క్రీడలో అండర్--14 రాష్ట్ర స్థాయిలో టీ . హర్షిత్, ఎం. శ్రీహరి తృతీయ స్థానం సాధించగా, ఇందులో నుండి 9వ తరగతి విద్యార్థి ఎం . శ్రీహరి జాతీయ స్థాయికి అర్హత సాధించి ప్రస్తుతం రాజస్థాన్‌లో జరుగుతున్న పోటీల్లో పాల్గొంటున్నారు. అండర్--17 హ్యాండ్‌బాల్ రాష్ట్ర స్థాయిలో ఎంపీసీ మొదటి సంవత్సరం విద్యార్థులు ఎం . శివచరణ్, ఎం . రాంకిరణ్, అండర్--19 రాష్ట్ర స్థాయిలో బైపిసి రెండో సంవత్సరం విద్యార్థి కె. తరుణ్ తృతీయ స్థానం సాధించారు. అథ్లెటిక్స్ (రన్నింగ్) విభాగంలో ఎంపీసీ రెండో సంవత్సరం విద్యార్థి ఎం. విక్రమ్ రెండు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. మొత్తం రాష్ట్ర స్థాయిలో 17 మంది విద్యార్థులు, జాతీయ స్థాయిలో 3 మంది విద్యార్థులు పాల్గొని గురుకులానికి మంచి పేరు తీసుకొచ్చారు. ఈ గొప్ప విజయాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్ , పీ.ఈ.టి.లు ఆషి , గోపీ తో పాటు పాఠశాల సిబ్బంది హృదయపూర్వకంగా అభినందించారు.

# రెండు పడుక గధుల ఇండ్ల పంపిణీ కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-జూనియర్ కళాశాల మైదానంలో సభ నిర్వహణ**

**మంత్రుల పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**





**రామగుండం, ,(ప్రజా జ్యోతి) ,జనవరి -09:-** జనవరి 11న రామగుండంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని, ఇందులో రాష్ట్ర మంత్రులు పాల్గొంటున్నందున కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి రామగుండం నగరంలో మంత్రుల పర్యటన నేపథ్యంలో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయ పరిధిలో ఉన్న హెలిప్యాడ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న సభ ఏర్పాటు, గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో కలెక్టర్ సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగుండం నగరంలో నిర్మించిన 633 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రాష్ట్ర మంత్రులు జనవరి 11న ప్రారంభిస్తారని, టూర్ షెడ్యూల్ త్వరలో ఖరారు అవుతుందని కలెక్టర్ తెలిపారు. మంత్రుల పర్యటన సందర్భంగా గోదావరిఖని లోని జూనియర్ కళాశాల మైదానంలో 633 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు, 479 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలు, 576 మంది నిరుపేదలకు ఇంటి స్థలం పట్టాలు , పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. మంత్రుల పర్యటనకు వీలుగా హెలిపాడ్ వద్ద అవసరమైన ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జూనియర్ కళాశాలలో నిర్వహించే బహిరంగ సభకు అవసరమైన బ్యారికేడ్ల, సౌండ్ సిస్టం, స్టేజ్, ప్రజలకు త్రాగు నీరు, ఇతర ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేయాలని, మంత్రుల చేతుల మీదుగా ఇండ్ల పట్టాలు, నూతన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ప్రొసీడింగ్స్ కాపీలు అందుకునే లబ్ధిదారుల వివరాలు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాతరకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డి.సి.పి.రామ్ రెడ్డి,ఆర్.డి.ఓ.గంగయ్య, ఏ.సి.పి. రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఊషన్న పల్లె పాఠశాలలో ముందస్తుగా విద్యార్థుల సంక్రాంతి సంబరాలు




**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 8 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఊషన్న పల్లె గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముందస్తుగా విద్యార్థినిలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఈర్ల సమ్మయ్య ఆధ్వర్యంలో. రంగవల్లిక పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు ప్రథమ ద్వితీయ తృతీయ కౌన్సిలేషన్ బహుమతులతో పాటు పోటీలో పాల్గొన్న వారందరికీ బహుమతులను శుక్రవారం రోజున అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమృతా సురేష్ కుమార్ మంద శ్రీవాణి ఎడ్ల స్రవంతి .తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**పర్వతగిరి, జనవరి 09 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన మేడిశెట్టి కిష్టయ్య అనారోగ్యంతో మరణించగా వారి పార్థదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పర్వతగిరి గ్రామ సర్పంచ్ చీదురు శంకర్, ఎనుమాముల మార్కెట్ మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కుసం రామచందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరెడ్ల సూరయ్య, చింతకుంట్ల మల్లికార్జున్, పోకల శంకర్, చింతకుంట్ల రమేష్, అజయ్ రావు, బోట్ల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**కరీంనగర్ రీజినల్ కోఆర్డినేటర్ అంజలి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జనవరి -09:** గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని మహాత్మాజ్యోతి బాపూలే ఎడ్యుకేషనల్ సొసైటీ రీజినల్ కోఆర్డినేటర్ అంజలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.గురుకుల పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం కామన్ ఎంట్రన్స్ టెస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మహాత్మాజ్యోతి బాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని జనవరి 21 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ విద్యార్థులు గురుకులాల్లో ప్రవేశ పరీక్ష 5,6,9 తరగతుల ఖాళీలకు ఫిబ్రవరి 22 ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని. వివరాలకు హ్లైజూం:7/స్రుఏవ్. ఎన్రగ్ర.స్రశీజ.అఅ నందు సందర్శించాలని కరీంనగర్ జిల్లా సమన్వయకర్త ఆ ప్రకటనలో తెలిపారు.

# నేత్రదానంతో మరొకరికి జీవం రాయలింగు సేవలు అమరం

**- ఘనంగా సంస్మరణ సభ**

**నివాళులర్పించిన జర్నలిస్టులు, నేతలు**

**ఎన్టీపీసీ, (ప్రజాజ్యోతి) జనవరి 9:** మరణానంతరం తన కళ్లతో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపిన మామిడి రాయలింగు సమాజానికి ఆదర్శప్రాయుడని వక్తలు కొనియాడారు. సాక్ష ప్రతినిధులు మామిడి కుమారస్వామి, సత్యనారాయణల పితృమూర్తి రాయలింగు సంస్మరణ సభ శుక్రవారం సాలేపల్లెలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.?నేత్రదానం వంటి మహత్కార్యానికి కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయం స్ఫూర్తిదాయకమని లయన్స్ క్లబ్, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు ప్రశంసించారు. కార్యక్రమంలో సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మార్వల్ దుర్గం నగేష్ దంపతులు పాల్గొని నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో పలువురు జర్నలిస్టులు, స్థానిక నేతలు, బంధుమిత్రులు ఉన్నారు.



## గ్రామంలోని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం

### సర్పంచ్ సుదాటి రవీందర్ రావు



ముత్తారం జనవరి, 09 (ప్రజాజ్యోతి):
మండల కేంద్రంలో నూతనంగా సర్పంచ్ ఎన్నికైన తర్వాత మొదటి గ్రామసభ సమస్యల వలయంతో నడిచింది. ఇన్ని రోజులు ప్రత్యేక అధికారి పాలనలో వెనుకబడిన పాలన నూతన పాలకవర్గం ఏర్పడడంతో గ్రామ ప్రజలు గ్రామసభలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామంలో ముఖ్యంగా నెలకొన్న నీటి సమస్యలు,వీధి దీపాలు,కోతుల బెడద కొన్నిచోట్ల విద్యుత్ స్తంభాలపై సమస్యను గ్రామ ప్రజలు త్వరగా తీర్చాలని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ రవీందర్ రావు మాట్లాడుతూ మీరు చెప్పిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తూ,కోతుల గురించి ప్రత్యేక కమిటీ నిర్వహించి త్వరలోనే కోతులతో విముక్తి కలిగిస్తామని అన్నారు.ఈ సభలో కార్యదర్శి నరేష్,ఉప సర్పంచ్ అమ్ము రజిత,వార్డ్ మెంబర్లు, అంగన్వాడి టీచర్లు,ఆశ వర్కర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ బాలికలను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలి

### అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

కరీంనగర్ బ్యూరో, జనవరి 9( ప్రజాజ్యోతి):
కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో చదువుతున్న బాలికలను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మినిస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ న్యూఢిల్లీ వారి సౌకారంతో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులకు, వార్డెన్లకు ఐదు రోజుల



శిక్షణ కార్యక్రమం కలెక్టరేట్ నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే హాజరయ్యారు. శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, కేజీబీవీలు బాలికలకు మరిన్ని మెరుగైన సేవలు అందించాలని అడిషనల్ కలెక్టర్ సూచించారు. కేజీబీవీ బాలికలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాల్సిందిగా కోరారు. బాలికలను విద్యావంతులుగా తమ కాళ్ళ మీద తాము నిలబడేలా తీర్చిదిద్దాలని తెలిపారు. ప్రత్యేక అధికారులకు బ్యాగులను బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ డైరెక్టర్ డాక్టర్ దేబోర కృపారాణి, యాదాద్రి జిల్లా మాస్టర్ ట్రైనర్లు పగిడిపల్లి నిర్మల, జ్యోతి, కరీంనగర్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కేజీబీవీ ప్రత్యేక అధికారులు, వార్డెన్లు పాల్గొన్నారు.

## "బంపర్ లక్కీ డ్రా" పేరుతో మోసం కేసు నమోదు

గంగాధర జనవరి 09:(ప్రజా జ్యోతి) గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలో మదీనా మటన్ సెంటర్ నిర్వాహకుడు మహమ్మద్ సాదుల్లా o/f వాలి మహమ్మద్, లింగంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి "మదీనా మటన్ సెంటర్ బంపర్ లక్కీ డ్రా" అను పేరుతో 100 రూపాయలు పెట్టి ఎవరైనా




కూపన్ కొనుగోలు చేస్తే లక్కీ డ్రా పొందిన వారిలో మొదటి బహుమతి పొందిన వారికి కారు, రెండో బహుమతి పొందిన వారికి మేక, మూడవ బహుమతి పొందిన వారికి రిఫ్రిజిరేటర్ బహుమతిగా ఇవ్వడం జరుగుతుంది అంటూ అమాయక ప్రజలను మోసం చేస్తు డబ్బులు సంపాదిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.

## పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



శుక్రవారం : 09
పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. 28 డివిజన్ లో 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి అదే డివిజన్ లో మరో రోడ్డుకు 5 లక్షలతో డ్రైనేజీ నిర్మాణానికి 52 డివిజన్ విద్యాధరి స్కూల్ పక్కన 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి 37 డివిజన్ గాయత్రి నగర్ లో 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి 5 లక్షలతో శుశ్రుత క్యాన్సర్ హాస్పిటల్ పక్క రోడ్డు ఫార్మేషన్ కు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాలను ఇబ్బందులను గుర్తించి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని రాబోయే రోజుల్లో ఇంకా మిగిలిపోయిన పనులన్నింటినీ పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమాలలో కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్,మాజీ కార్పొరేటర్లు ఆర్ష మల్లేశం,సరిల్ల ప్రసాద్,గంట కళ్యాణి శ్రీనివాస్,ముల్కల కవిత,దండి రవీందర్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చు మంథని జూనియర్ సివిల్ జడ్జ్ సుధారాణి



మంథని, జనవరి 09 (ప్రజాజ్యోతి):
ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని మంథని జూనియర్ సివిల్ జడ్జ్ సుధారాణి అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంథని బార్ అసోసియేషన్, మంథని పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. మంథని కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జ్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించగా అంబేద్కర్ చౌరస్తా వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జ్ సుధారాణి మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు హెల్మెట్ ధరించేలా చేయడం పిల్లల బాధ్యత అని రోడ్డు భద్రతా నియమాల ప్రాధాన్యతను వివరించారు. వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ మాట్లాడకూడదని, అధిక వేగంతో వాహనం నడపకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడవడం ప్రాణాలకు ప్రమాదకరమని హెచ్చరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో రోడ్డు నియమాలు పాటించడంతోపాటు తల్లిదండ్రులతో పాటి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నే హరిబాబు, గోదావరిఖని టూ టౌన్ సిఐ ప్రసాద్ రావు, మంథని ఎస్సై దేగ రమేష్, రామగిరి ఎస్సై శ్రీనివాస్, ముత్తారం ఎస్సై వెంకటేశ్వర్లు, రాష్ట్ర విద్యుత్ మండలి సభ్యులు న్యాయవాది శశిభూషణ్ కాచే, ఆర్టిఏ మెంబర్ సురేష్, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముత్తారం మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా 'క్రికెట్ టోర్నమెంట్



ముత్తారం జనవరి, 09 (ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని యువతకు మానసిక ఉల్లాసం కల్పించడంతో పాటు క్రీడా ప్రతిభను వెలికి తీసే లక్ష్యంతో ముత్తారం క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ--2026 పేరుతో భారీ స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.గ్రామీణ ప్రాంత యువతను క్రీడలవైపు ప్రోత్సహిస్తూ,ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకునేలా చేయడమే ఈ టోర్నమెంట్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ టోర్నమెంట్‌లో ముత్తారం మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి యువ క్రీడాకారులు పాల్గొననున్నారని తెలిపారు. ప్రతిభావంతులైన వారు తమ ప్రతిభను ప్రదర్శించుకునే వేదికగా ఈ టోర్నమెంట్ నిలవనుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, పోటీ స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు సమాజంలో సౌహార్ద వాతావరణాన్ని తీసుకువస్తాయని వారు తెలిపారు. అదేవిధంగా చిన్న వయస్సు నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందించాలనే ఉద్దేశంతో పిల్లల కోసం ప్రత్యేకంగా అండర్--16 క్రికెట్ టోర్నమెంట్‌ను కూడా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.ఈ అండర్--16 టోర్నమెంట్ ద్వారా భవిష్యత్‌లో జిల్లా,రాష్ట్ర స్థాయిలో రాణించే క్రీడాకారులు వెలుగులోకి వస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.మండలంలోని యువకులు, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పెద్ద సంఖ్యలో టోర్నమెంట్‌లో పాల్గొనాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.గ్రామీణ క్రీడలకు ప్రాధాన్యం పెరుగుతున్న ఈ తరుణంలో ఇలాంటి టోర్నమెంట్‌లు యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు.ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను కుక్కల చందు,మల్యాల దేవేందర్,బాలసాని రాజు,సాతిని రాకేష్,అలువోజు రాకేష్, ముసుకుల దేవేందర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని తెలిపారు.టోర్నమెంట్ విజయవంతంగా సాగేందుకు స్థానిక యువత, క్రీడాభిమానులు సహకరించాలని నిర్వాహకులు కోరారు.ఈ టోర్నమెంట్లో ఆయా గ్రామాలక్రీడాకారులుపాల్గొనేందుకు9989402489,9989804927,9908089400,నెంబర్లను సంప్రదించగలరని తెలిపారు.

# రెవెన్యూ రికార్డులు అనధికారికంగా నమోదు చేసిన సీనియర్ అసిస్టెంట్ ఇంతియాజ్ అలీ సస్పెండ్

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జనవరి-09:** రెవెన్యూ రికార్డులను అనధికారికంగా నమోదు చేసినందుకు గాను ధర్మారం తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటేషన్ పై సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఇంతియాజ్ అలీ సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుతం ధర్మారం తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా డిప్యూటేషన్ పై పని చేస్తున్న ఇంతియాజ్ అలీ గతంలో పెద్దపల్లి తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ , రికార్డుల నిర్వహణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సమయంలో రెవెన్యూ పహాణిలో పేరు తప్పుగా అనధికారికంగా నమోదు చేశారని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కు ఇటీవల సంబంధిత పట్టాదారు అందించిన ఫిర్యాదు పై కలెక్టర్ స్పందించి పెద్దపల్లి తహసిల్దార్ ను నివేదిక ఇవ్వవలసిందిగా ఆదేశించారని, పెద్దపల్లి తహసిల్దార్ అందించిన నివేదిక ప్రకారం రికార్డులను అనధికారికంగా నమోదు చేసినట్లు తేలిందని తెలిపారు.అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి జిల్లా కలెక్టర్ సీనియర్ అసిస్టెంట్ ఇంతియాజ్ అలీ ను సస్పెండ్ చేస్తున్నట్లు, సస్పెన్షన్ కాలంలో అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ దాటి వెళ్లడానికి వీలు లేదని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# సెలెక్ట్ అండ్ ఎలక్ట్ పద్ధతి ద్వారానే కౌన్సిల్ అభ్యర్థులు



**వేములవాడ, జనవరి, 9: ప్రజాజ్యోతి.** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వేములవాడ పట్టణంలో కాంగ్రెస్ నాయకులతో ఎన్నికల సన్నాహక సమావేశం...సమావేశానికి హాజరైన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.సెలెక్ట్ అండ్ ఎలెక్ట్ అనే పద్ధతి ద్వారా కౌన్సిల్ అభ్యర్థులను నిలబెట్టి....మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి.రాష్ట్రం లో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లను ప్రజలు గెలిపించారు.మున్సిపల్ లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి.వేములవాడ పట్టణ ప్రజలకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలించండి..గతం లో ఎన్నడు లేని విధంగావేములవాడ పట్టణ అభివృద్ధి జరుగుతుంది.ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం..ఆరు గ్యారంటీల్లోపెన్షన్ ఒకటే మిగిలి ఉంది..తప్పకుండా త్వరలోనే పెన్షన్ కూడా పెరుగుతుంది.వేములవాడ మున్సిపల్ లోబీజేపీ, బిఆర్ఎస్ అవకాశం ఇచ్చారు, ఏం చేశారు.ఇన్నాళ్లు వేములవాడ వెనుకబాటుకు కారణం మీకు తెలియదా.54 ఏళ్ల తర్వాత పట్టణంలో రోడ్ వెడల్పు పనులు జరుగుతున్నాయి.కేసీఆర్ రాజన్న గుడి డెవలప్ చేస్తామని చెప్పి మోసం చేశారు, పదేళ్లు బి ఆర్ ఎస్ అధికారంలో ఉండి కూడా రాజన్న గుడి అభివృద్ధి చేయలేదుకేసీఆర్ నా లగ్గం ఇక్కడే అయింది అని చెప్పాడు, కానీ అభివృద్ధి చేయలేదుకానీ ఇవ్వాళ చూస్తున్నారు 150 కోట్లతో రాజన్న ఆలయ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో 700 కోట్లతో శంకుస్థాపన చేశారు..నాకు వేములవాడ రాజన్న ఆలయం, పట్టణాల అభివృద్ధి రెండు కళ్ళతో సమానం..మా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి నాకు వదిలివేయండి..రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉంది, కాబట్టి నాకు చేదోడు వాదోడు ఉండే మా అభ్యర్థులను గెలిపించాలి జోడెద్దులు లాగా నాతో కలిసి పని చేసే వారిని పట్టం కట్టండి..ఇతరులు గెలిస్తే అభివృద్ధి చేయడానికి సాధ్యం కాదు.. ఏది చేసిన తిరకాసు పెడతారు..గత బిఆర్ఎస్ పదేళ్లలో బ్రిడి కోసం కనీసం భూ నిర్వాసితులకు ఇవ్వలేదు...కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే పనులు.మొదలు పెట్టం..రాజన్న ఆలయం అభివృద్ధి చేస్తామంటే అడ్డుకున్నారు, ఆదాయం రాదు అన్నారు...కానీ గత ఏడాది కంటే ఈ సారి ఇంకా ఎక్కువగా ఆదాయం వచ్చింది1 కోటి 40 లక్షల తో రాజన్న గుడి చెరువులో బోటింగ్ ఏర్పాటు చేయబోతున్నాం...రాజన్న ఆలయ అభివృద్ధి చేయడం నా పూర్వజన్మ సుకృతం అని భావిస్తున్న..42 కుల సంఘాల భవన ల నిర్మాణాల కోసం 5 లక్షల ఇచ్చాము..కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రజల కష్టసుఖాల్లో ఉండాలి, మున్సిపల్ పరిధిలో ప్రజలు ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నాను..

# శ్రీ ప్రగతిలో అంబారాన్నింటిన సంక్రాంతి సంబరాలు








**రామడుగు,జనవరి 9, (ప్రజా జ్యోతి) :** రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని శ్రీ ప్రగతి హై స్కూల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆటపాట సంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాధాకృష్ణ, ప్రిన్సిపాల్ మునిందర్ రెడ్డి, డైరెక్టర్స్ భూమయ్య,శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి గౌడ్,రాజు పాల్గొన్నారు.

# వీణవంకలో దాసరపు కొమురయ్య కుటుంబానికి పరామర్శ



**వీణవంక, జనవరి 9, ( ప్రజాజ్యోతి ):** వీణవంక మండలంలోని దాసరపు కొమురయ్య ఇటీవల అకాలంగా మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ నేపథ్యంలో కొండపాక గ్రామ సర్పంచ్ దాట్ల వీరస్వామి వీణవంకకు వెళ్లి మృతుడు దాసరపు కొమురయ్య కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించిన సర్పంచ్ దాట్ల వీరస్వామి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాగుల శ్రీనివాస్, కొలువూరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్,ఎంపీడీఓ లను సన్మానించిన పత్తిపాక జి.పి పాలకవర్గం



**ధర్మారం,జనవరి9(ప్రజాజ్యోతి న్యూస్):** ధర్మారం మండలం పత్తిపాక గ్రామపంచాయితీ నూతన పాలకవర్గం సర్పంచ్ మందాల శ్రావణి హరీష్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్మారం మండల తహసీల్దార్ శ్రీనివాస్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుమలతలను వారి కార్యాలయాలకు వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం పత్తిపాక పాలకవర్గం గ్రామ సమస్యలను విన్నవించగా వారు సానుకూలంగా స్పందించారు.రైతులకు సంబంధించి పలు రెవెన్యూ సమస్యలను తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లగా వారు సానుకూలంగా స్పందించారు. అలాగే ఎంపీడీఓ తో పత్తిపాక గ్రామంలోని ఐదవ,ఆరవ వార్డు ప్రజలకు త్రాగునీటి సమస్యను తెలుపగా మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పూసాల మల్లేశం,వార్డు సభ్యులుఎదుల్ల అంజయ్య,గాజుల మునిందర్, జిల్లాల కాంతారాజు,బూర్ల లాస్య నరేష్,కర్నె నరేష్, రెషవేణి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో చైనా మాంజా విక్రయాలపై పోలీసుల తనిఖీలు



**గోదావరిఖని , జనవరి 9(ప్రజా జ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు గోదావరిఖనిలో వన్ టౌన్ పోలీసులు చైనా మాంజా విక్రయాలపై ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు.శుక్రవారం గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలో పతంగులు (గాలిపటాలు) విక్రయించే దుకాణాలలో విస్తృతంగా తనిఖీలు చేశారు.చైనా మాంజా నిల్వలు ఉన్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలించారు.చైనామాంజా వల్ల చిన్నారులకు,వాహనదారులు,పక్షులకు తీవ్ర ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు.చైనా మాంజా విక్రయం,నిల్వ వినియోగం పూర్తిగా నిషేధించబడినవని స్పష్టం చేశారు.నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజాను విక్రయించినా లేదా నిల్వ ఉంచినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఇంద్రసేనారెడ్డి హెచ్చరించారు.వ్యాపారులు ఎలాంటి నిషేధిత వస్తువులను విక్రయించకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు.ఎక్కడైనా చైనా మాంజా విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ విజ్ఞప్తి చేశారు.ఈ తనిఖీలలో ఎస్ఐ రమేష్,అనూష తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలలో గురుకుల విద్యార్థులు

### సంక్రాంతి ప్రాముఖ్యత గురించి వివరించిన - ప్రిన్సిపల్



**ధర్మారం,జనవరి 09(ప్రజా జ్యోతి న్యూస్):**
ధర్మారం మండలంలోని మల్లాపూర్ సాంఘిక సంక్షమ గురుకుల పాఠశాల,కళాశాలలో శుక్రవారం ఇంచార్జి ప్రిన్సిపల్ అరుణ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంత్రి వేడుకలు జరుపుకున్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులు,తోరణాలతో పల్లెటూరి వాతావరణాన్ని తలపించేలా అలంకరించారు.పాఠశాలలో విద్యార్థులు వేసిన రంగురంగుల ముగ్గులు ఆకర్షణీయంగా ఉన్నాయి. ఉపాధ్యాయులు విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో సంక్రాంతి శోభను తలపించారు.ఉపాధ్యాయ బృందం పట్టుచీరలు అలంకరించుకొని పండగ వాతావరణాన్ని విద్యార్థులతో కలిసి జరుపుకున్నారు. అనంతరం ఇన్చార్జి ప్రిన్సిపల్ అరుణ మాట్లాడుతూ...పండుగలు మన సంస్కృతి సంప్రదాయాలకు పట్టుకొమ్మలని మనలో ఐక్యతకు నాంది అని విద్యార్థులకు తెలిపారు. సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరికి గొప్పనైన పండుగనని చిన్నారులు మహిళలు ముఖ్యంగా రైతులకు ఈ పండుగ చాలా విశిష్టమైన పండుగ అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు సంక్రాంతి పండుగలో భాగమైనటువంటి భోగి పండ్లు ముగ్గులో చేర్చి,భోగి మంటలు వేశారు.ఈ సందర్భంగా విద్యార్థులందరికీ ప్రిన్సిపల్ అరుణ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ పండుగను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకొవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లు అత్య ఫాతిమా,వెంకటలక్ష్మ, ఉపాధ్యాయులు శ్రీలత, మంజుల,రజిత,విజయలక్ష్మ, సుజాత,శ్రీ వాణి,బి.రజిత,ఎన్. పుష్ప,రత్న ప్రసన్న రాణి,కావ్య శ్రీ, సాగరిక,వేదిక,హేమ, అనూష,మమత,శోభారాణి, మాజీ పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు సుంచు మల్లేశం,వడ్కాపూర్ రవి, కాంపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**తంగళ్ళపల్లి జనవరి 09(ప్రజా జ్యోతి):**ఇందిరమ్మ కాలనీ గ్రామ



సర్పంచ్ గడ్డం రచన మధుకర్ (చోటు) తో పాటు ఎంపీడీవో అధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి లబ్ధిదారులతో ఇండ్ల పనుల పరిశీలన చేసి ఇండ్ల పనులు త్వరగా ప్రారంభించలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మాస శ్రీనివాస్,ఉప సర్పంచ్ కొండ శ్రీకాంత్,వడ్డేపల్లి రమ,మాందాటి శారద,గౌడ లక్ష్మ,రాగుల రోజా,కొండా భరత్ మరియు పొదుపు సంఘాల వివో సామల లాస్య,అధ్యక్షురాలు కూచన రేఖ,ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ఎల్లా సుజాత,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పార్వతిపురం ధర్మశాల ఆఫీసులో ప్రత్యక్షమైన నాగుపాము



**వేములవాడ జనవరి, 9: ప్రజాజ్యోతి.**
స్నేక్ క్యాచర్ కు సమాచారం ఇచ్చిన అధికారులు, నాగుపామును పట్టుకొని పట్టణ శివారులోని నిర్మానుష్య ప్రాంతంలో వదిలేసిన స్నేక్ క్యాచర్ నాగుపామును పట్టుకొని తరలించడంతో ఊపిరి పీల్చుకున్న సిబ్బందిశ్రీ భీమేశ్వర స్వామి ఆలయం వద్ద తరచూ పాములు ప్రత్యక్షం కావడంతో భయాందోళనలో భక్తులు

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లెల్లలో మాదిరి గ్రామసభ

**తంగళ్ళపల్లి జనవరి 9(ప్రజా జ్యోతి):**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లెల్లలో ఈరోజు జిల్లెల్ల గ్రామపంచాయతీకి నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులను ఆహ్వానించి వారి ముందు పాఠశాల విద్యార్థులు మాదిరి గ్రామసభను నిర్వహించడం జరిగింది. ఇందులో వార్డు సభ్యులుగా ఉన్నవారు పాఠశాల కు సంబంధించిన సమస్యలను అడగగా సర్పంచ్,ఉప సర్పంచ్ గా ఉన్నవారు ఆసమస్యలను తీర్చడానికి పరిష్కార మార్గాలను చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని తిలకించిన జిల్లెల్ల గ్రామపంచాయతీ పాలకవర్గం పిల్లలను అభినందిస్తూ పిల్లలు చెప్పిన సమస్యలను తాము తీర్చడానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం జిల్లెల్ల గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లెల్ల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు శాలువా కప్పి సత్కరించడం జరిగింది. అనంతరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థులు పతంగులను ఎగరవేయడం మరియు ముగ్గుల పోటీని నిర్వహించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.అనురాధ,సర్పంచ్ దుబ్బాక రజిత, ఉప సర్పంచ్ మొగలి కరుణాకర్,వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి,పాఠశాల ఉపాధ్యాయులు రాజేశ్వరరావు ,రమేష్,లక్ష్మరెడ్డి, రవీందర్ రెడ్డి,శారద,శైలజ,శిరీష, సమత,నీరజ,సంతోష్ విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్జీ1లో సింగరేణి డైరెక్టర్ పర్యటన

**గోదావరిఖని , జనవరి 9(ప్రజా జ్యోతి):**
సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ఎం ) యం.తిరుమల రావు పర్యటన ఆర్జీవన్ లో పర్యటించారు.శుక్రవారం ఆర్జీవన్ వర్క్ షాప్ ను సందర్శించిన డైరెక్టర్ (ఈ అండ్ ఎం ) యం.తిరుమల రావు ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.పని స్థలాలలో ఉద్యోగులుతీసుకోవాల్సిన జాగ్రత్తలు,బొగ్గు ఉత్పత్తి లో తమ వంతు భాగస్వామ్యం,భద్రత,ఉద్యోగులసంక్షమంపైవివరించారు.అనతర ంఅధికారులు,ఉద్యోగులు,నాయకులు,మహిళా ఉద్యోగుల సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ1 జియం డి.లలిత్ కుమార్ ఎస్.ఓ టు డైరెక్టర్ (ఈ అండ్ ఎం) విజయ్ శేఖర్ బాబు,ఏ.జి.ఎం (ఈఅండ్ఎం ) రామ్మోహన్,డి.జి.ఎం (ఈఅండ్ఎం ) జితేందర్ సింగ్,ఫిట్ సెక్రటరీ బలుసు రవి,ఇతర అధికారులు చంద్రశేఖర్,రాజ్ కుమార్,హరీష్ కుమార్,రామకృష్ణ,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.తర్వాత సి.హెచ్.పి కి వెళ్ళి అక్కడి ఉద్యోగులతో మాట్లాడుతూ వారు అత్యధికంగా135రేకులురవాణాచేయడాన్నిఅభినందించారు.అన తరం అక్కడి ఉద్యోగులు,కార్మిక సంఘాల నాయకుల సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్జి1 ఏరియా జియం డి.లలిత్ కుమార్ ఎస్.ఓ టు డైరెక్టర్ (ఈ అండ్ఎం) విజయ్ శేఖర్ బాబు,ఏ.జి.ఎం (ఈఅండ్ఎం ) రామ్మోహన్,డి.జి.ఎం (ఈఅండ్ఎం) పైడిశ్వర్,నారాయణ మూర్తి పాల్గొన్నారు.అనతరం



మేడిపల్లి ఓ.సి.పి ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ1 జి.యం డి.లలిత్ కుమార్,జి.యం సోలార్ సీతారాం,ఎస్.ఓ టు డైరెక్టర్(ఈ అండ్ఎం)విజయ్ శేఖర్ బాబు,ఏ.జి.ఎం(ఈఅండ్ఎం ) రామ్మోహన్,ఎం.ఓ.సి.పి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎల్.రమేష్, ఏ.జి.ఎం సోలార్ శ్రీనివాస్,డి.జి.ఎం (ఈఅండ్ఎం)జితేందర్ సింగ్, డి.జి.ఎం సివిల్ వరప్రసాద్,ఏ.ఎస్.ఓ లక్ష్మరాజు,డి.జి.ఎం ఎక్స్ప్లోరేషన్ రమేష్,ఎస్టేట్స్ సాంబశివ రావు,ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ వేణుగోపాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్(ఈఅండ్ఎం) యం.తిరుమల రావు ఆర్జీ1 టి.టి.సి ని పరిశీలించారు.అక్కడ హెచ్.ఇ.ఎం.ఎం సిములేటర్స్ ని తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో జి.యం సోలార్ సీతారాం,ఎస్.ఓ టు డైరెక్టర్(ఈఅండ్ఎం)విజయ్శేఖర్ బాబు, ఏ.జి.ఎం(ఈఅండ్ఎం) రామ్మోహన్,ఏ.జి.ఎం ఎస్.టి.పి.పి ఆర్.జి.అండ్ బిపిఏ కొ ఆర్డినేటర్ ఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో 15 రోజుల ఆదాయం



**వేములవాడ,జనవరి,9:ప్రజాజ్యోతి.**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గత 15 రోజుల కాలంలో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం వివరాలను ఆలయ అధికారులు వెల్లడించారు.రూ.1,08,10,394/- (ఒక కోటి ఎనిమిది లక్షల పది వేల మూడు వందల తొంభై నాలుగు రూపాయలు) నగదు రూపం లో ఆదాయంగా వచ్చినట్లు, అదే విధంగా,మిశ్రమ బంగారం -- 32 గ్రాములు,మిశ్రమ వెండి -- 3 కిలోల 100 గ్రాములు వచ్చినట్లుగా తెలిపారు.ఈ హుండీ లెక్కింపు ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి, కరీంనగర్ ఏసీ ఆఫీస్ రాజమౌళి , ఆలయ ఇన్చార్జ్ ఏఆర్ ఇన్స్పెక్టర్ సురేష్ ఏఆర్ సబ్ ఇన్స్పెక్టర్ సాయికిరణ్ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో సహాయ కార్య నిర్వహణాధికారులు ,అధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తోపాటురాజరాజేశ్వరసేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# శాతవాహన అబ్యాస బాలుర వసతి గృహాన్ని సందర్శించిన ఉపకులపతి

**కరీంనగర్ టౌన్, జనవరి 9( ప్రజాజ్యోతి):** శాతవాహన విశ్వవిద్యాలయంలోని అభ్యాస బాలుర వసతి గృహాన్ని ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్ శుక్రవారం సందర్శించి విద్యార్థుల వసతులు, భోజనశాల, పరిసరాల పరిశుభ్రత మొదలగు వాటిపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థులను, వారి ఆహార అలవాట్లను ప్రశ్నించి, నాణ్యమైన ఆహారం అందజేయాల్సిందిగా, రుచికరమైన వంటలు చేయాల్సిందిగా సిబ్బందిని ఆదేశించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి వసతి గృహ మౌలిక సదుపాయాలపై ఇతర సౌకర్యాల గురించి ఆరా తీశారు. అనంతరం విశ్వవిద్యాలయ ఇంజనీర్ ని అన్ని వసతులు ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఈ సమయంలో ఉపకులపతితో పాటు వసతి గృహాల చీఫ్



వార్డెన్ డాక్టర్ నజీముద్దీన్ మునవర్, వసతి గృహ వార్డెన్లు డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ కిరణ్ వసతి గృహ సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె. ప్రమోద్ కుమార్

**సుల్తానాబాద్ జనవరి 9 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను గణనీయంగా పెంచేలా క్షత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ప్రమోద్ కుమార్ సూచించారు. గర్రెపల్లి, కొలనూరు, ఓదెల, ఎలిగేడు, జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన డాక్టర్లు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్, సుల్తానాబాద్‌లో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలలు నిండిన గర్భిణీలను నిరంతరం ట్రాక్ చేసి, ఈ ప్రాంతానికి చెందిన ప్రతి గర్భిణీకి కమ్యూనిటీ హెల్త్ సెంటర్, సుల్తానాబాద్ లేదా జిల్లా ప్రధాన ఆసుపత్రి, పెద్దపల్లి లోనే ప్రసవాలు జరిగేలా బర్త్ ప్లానింగ్ రూపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిష్ణాతులైన గైనకాలజిస్టులు, నర్సింగ్ సిబ్బంది అందుబాటులో ఉండటంతో పాటు ఉచిత డయాగ్నొస్టిక్ సేవలు, స్కానింగ్ సౌకర్యాలు, జిల్లా ఆసుపత్రిలో అదనంగా పెయిడ్ రూమ్‌లు వంటి సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. ఆశా కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని 102 అంబులెన్స్ సేవల ద్వారా గర్భిణీలను ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకురావాలని సూచించారు.ఎన్‌సీడీ (అసంక్రమిత వ్యాధులు) స్క్రీనింగ్‌లో నెలకు కేటాయించిన లక్ష్యలను తప్పనిసరిగా పూర్తి చేయాలని,



నిర్ధారణ అయిన మధుమేహం, రక్తపోటు కేసులకు ఉచిత మందులు నెలనెలా సక్రమంగా అందేలా చూడాలని తెలిపారు. ప్రతి కేసును ఎన్‌సీడీ పోర్టల్‌లో వైద్య అధికారి లాగిన్ ద్వారా నమోదు చేయాలని, క్యాన్సర్ స్క్రీనింగ్‌ను విస్తృతంగా చేపట్టి రిఫరల్ కేసులను మెడికల్ ఆఫీసర్లు పర్యవేక్షంచాలని ఆదేశించారు.వంద శాతం వ్యాక్సినేషన్ సాధించేలా చర్యలు తీసుకోవాలని, డ్రాప్‌అవుట్ కేసులు లేకుండా చూడాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓపీ సంఖ్య పెంచడంతో పాటు సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. ఓపీకి వచ్చే వారిలో క్షయ లక్షణాలు ఉన్నవారిని గుర్తించి తప్పనిసరిగా టిబి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డా. బి. శ్రీరాములు, డా. వి. వాణిశ్రీ, డా. కె.వి. సుధాకర్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సుల్తానాబాద్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రమాదేవి, ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణిని బ్రష్టు పట్టిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

## ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్

**గోదావరిఖని , జనవరి 9(ప్రజా జ్యోతి):** సింగరేణి సంస్థను తమ జేబు సంస్థగా వాడుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం బ్రష్టు పట్టిస్తుందని సంస్థ గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఆరోపించారు.శుక్రవారం సింగరేణి ఆర్జీవన్ జిడికె వన్ ఇంక్లైన్ లో గేట్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా వాడుకుంటూ సంస్థ దివాలా తీసేలా చేస్తుందని ఆరోపించారు.రాయల్టీల పేరు,డి.ఎం.ఎఫ్.టి,సి.ఎస్.ఆర్ పేరుతో కోట్ల రూపాయలు తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం సంస్థకు రావాల్సిన రూ.47 వేల కోట్ల బకాయిలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.ఉమ్మడి రాష్ట్రంలో సింగరేణి సొమ్మును ఏ ప్రభుత్వం దుబారా చేయలేదని,రాజకీయ జోక్యం ఇంతగా లేదన్నారు.తెలంగాణ ఏర్పాటు జరిగినప్పటి నుంచి సింగరేణిని అన్ని విధాలుగా ముంచుతున్నారని ఆక్షేపించారు.ఒక వైపు కొత్త గనులు రాకపోవడం,ఉన్న గనులు మూత పడే పరిస్థితి ఉందని,సంస్థ మనుగడ కోసం సిపిఐ మినహా మిగతా రాజకీయ పార్టీల కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని రాజ్ కుమార్ విమర్శించారు.టెండర్ ప్రక్రియయలో ప్రైవేట్ సంస్థలను



పాల్గొనకుండా సింగరేణికి దక్కే విధంగా అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరమన్నారు.సొంత ఇంటి పథకం అమలు చేయాలని,మారుపేర్లు,విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెటులకు ప్రత్యేక కేసుగా పరిగణించి ఉద్యోగాలు ఇవ్వాలని,పెర్క్స్ పై ఇన్ కం టాక్స్ యాజమాన్యం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇవి అమలు చేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం పడదని,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి సింగరేణిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన కోరారు.నాలుగు లేబర్ కోడ్ ల వల్ల సింగరేణికి కూడా ప్రమాదం ఉందని,అమలు కాకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గం పై ఉందని,అందుకు ఏఐటియుసి అవసరమైతే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మెకు పిలుపునిస్తామని రాజ్ కుమార్ హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం,నాయకులు రంగు శ్రీను,సంకె అశోక్,ఎస్ వెంకట్ రెడ్డి,సయ్యద్ సోహేల్,సిర్ర మల్లికార్జున్,పెర్క మహేందర్,ఎం ఎ గౌస్,కలవేణి రాజేష్,పర్లపెల్లి రామస్వామి,పొన్నాల వెంకటయ్య,విజయలక్ష్మి,దాసరి అనిల్ పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడాకారులకు టీషర్టు లు పంపిణీ

## చేసిన మాజీ వార్డు సభ్యులు ఆకుల కవిత శ్రీనివాస్

**మంథని, జనవరి 09 (ప్రజాజ్యోతి):** మంథని మున్సిపాలిటీ పరిధిలో శ్రీపాద కాలనీ లోని జరుగుతున్న సంక్రాంతి కప్ మెగా క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొంటున్న శ్రీపాద కాలనీ 11టీం క్రీడాకారులకు 1వార్డు మాజీ వార్డు సభ్యులు ఆకుల కవిత శ్రీనివాస్ ఆధ్వర్యములో శుక్రవారం టీషర్టు లు పంపిణీ చేశారు.గురువారం శ్రీపాద కాలనీ 11టీం ఆధ్వర్యములో శ్రీపాద కాలనీ మెగా క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా 11టీం క్రీడా కారులు అయిన 24మంది యువకులకు జెర్సీ టీషర్టు లు పంపిణీ చేయడంతో పాటు టోర్నమెంట్ కు అవసరమైన స్టేజ్ సౌండ్ సిస్టమ్, ఇతర సదుపాయాలు ఆకుల కవిత శ్రీనివాస్ లు సమకూర్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మెన్ కొత్త శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ పాపరావు, పురుషోత్తం రెడ్డి మిడివెల్లి చిన్న, టోర్నమెంట్ ఆర్గనైజర్లు రాకేష్, రాజేష్, రవి, ధనుంజయ్, నితిన్, కళ్యాణ్, క్రీడాకారులు బన్నీ, నవీన్, జావేద్ గణేశ్, సాయి, రాకేష్, వంశీ, యశ్వంత్, రాజశేఖర్, భాస్కర్, మారుతి, మని, ఆరిఫ్, మణికంఠ, సాయి, చేమంతుల మల్లేష్, నరేష్ లు పాల్గొన్నారు.



# ఎస్ వి జె సిలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**కరీంనగర్ టౌన్, జనవరి 9 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ పట్టణంలో ఎస్ వి జె సి బాలికల కళాశాలలో సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు . ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఇట్టి కార్యక్రమానికి న్యాయ నిర్ణేతగా మాజీ మున్సిపల్ కార్పొరేటర్ బండారి వేణు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వద్దూరి గంగరాజు లు వ్యవహరించగా కార్యక్రమానికి ముఖ్య వక్తగా కళాశాల డైరెక్టర్, సెక్రటరీ మైపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతి పండగను కళాశాల ఆవరణంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ వాటి గొప్పతనాన్ని వారిదైనందిక జీవితంలో అలవర్చుకోవాలని, చదువుతోపాటు, ఉన్నతమైన క్రమశిక్షణ కలిగి జీవితాన్ని అలవర్చుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సందేశం ఇచ్చారు. కళాశాల ఆవరణంలో వేసిన ముగ్గులు అద్భుతంగా ఉన్నాయని ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభ పాటవాలు ప్రదర్శిస్తున్నారని అందరు విజేతలే అని ఈ సందర్భంగా వారు కొని ఆడారు. ఆటపాటలతో అందమైన ముగ్గులతో కళాశాల ఆవరణం హోరెత్తి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఇది ఎంతో మనోల్లాసాన్ని ఇస్తుందని ప్రశాంతమైన మనసుతో పరీక్షలు రాస్తే ఉన్నత ఫలితాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కాంతాల రాశీరెడ్డి, బాలుర కళాశాల ప్రిన్సిపాల్ వెంకట వరప్రసాద్, డైరెక్టర్లు సంతోష్ రెడ్డి వంగల, సింహాచలం హరికృష్ణ, వీరితోపాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.ద



# వేడుకగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**కొడిమ్యాల,జనవరి 09,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని విజ్ డమ్,విద్యాభారతి హైస్కూల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫుడ్ ఫెస్టివల్,ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఇసుక మాఫియా ఆరోపణలు రుజువైతే పాలకవర్గం మొత్తం రాజీనామాకు సిద్ధం

### మల్లారం సర్పంచ్ సవాల్

**వేములవాడ జనవరి, 9: ప్రజాజ్యోతి.**

ప్రజారోగ్యం కోసమే అటువైపుగా వ్యర్థాల తొలగింపు.. దీనిని రాజకీయం చేయడం సిగ్గుచేటు. బిఆర్ఎస్ నేతల వ్యాఖ్యలు అర్థరహితం.. అక్రమాలకు పాల్పడితే ప్రజా కోర్టులో శిక్షకు సిద్ధం. చెక్ డ్యాం కూల్చివేత అనేది పచ్చి అబద్ధం.. రాజకీయ లబ్ధి కోసమే అసత్య ప్రచారాలు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే బురదజల్లుతున్నారు. వేములవాడ గ్రామీణ మండలం మల్లారం గ్రామంలో ఇసుక మాఫియా కోసం చెక్ డ్యాం కూల్చేశారంటూ బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారని స్థానిక గ్రామ సర్పంచ్ సంగం. అర్పిత వీరారెడ్డి తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వాస్తవ పరిస్థితులు తెలుసుకోకుండా మాట్లాడితే ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గతంలోనే సదరు చెక్ డ్యాం నిర్మాణం వరదల వల్ల కోతకు గురైందని, ఇటీవల జెసిబి అటువైపు వెళ్లిన సమయంలో అది మరింత శిథిలావస్థకు చేరుకుందే తప్ప ఎవరూ కావాలని కూల్చివేతలకు పాల్పడలేదని స్పష్టం చేశారు. గ్రామంలోని వడ్డెర కాలనీ వాసులు కోళ్ల వ్యర్థాలు, మటన్ వ్యర్థాల వల్ల దుర్వాసన వస్తోందని, వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఫిర్యాదు చేయడంతో, ప్రజా ఆరోగ్యం దృష్ట్యా ఆ వ్యర్థాలను గ్రామ శివారులోని పాడుబడిన బావిలో పూడ్చివేయడానికి ఆ రహదారిని ఉపయోగించుకున్నారని వివరించారు. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నేతృత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే ఓర్వలేక బిఆర్ఎస్ నేతలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన చెక్ డ్యాములు నాణ్యత లోపంతో కొట్టుకుపోతే, రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఆది శ్రీనివాస్ వాటిని పునర్నిర్మించి సాగునీటి కష్టాలు తీరుస్తున్నారని కొనియాడారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి అక్రమాలను సాక్ష్యాధారాలతో సహా నిరూపించడానికి తాము సిద్ధమని, దమ్ముంటే సమయం, సందర్భం చెప్పాలని సర్పంచ్ సవాల్ విసిరారు. ప్రస్తుతం మల్లారం చెక్ డ్యాం మరమ్మతులు కూడా నీటిపారుదల శాఖ అధికారుల అనుమతితోనే నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఒకవేళ తాము ఇసుక మాఫియాకు పాల్పడినా లేదా ఏదైనా చట్ట వ్యతిరేక పనులు చేసినట్లు రుజువైతే, గ్రామ సర్పంచ్‌తో పాటు పాలకవర్గం మొత్తం రాజీనామా చేయడానికి సిద్ధమని వారు స్పష్టం చేశారు. పత్రికా మరియు మీడియా సోదరులు కూడా వాస్తవాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వార్తలు రాయాలని వారు కోరారు. ఈ సమావేశంలో వారివెంట గ్రామ ఉపసర్పంచ్ కొంపల్లి శ్రీకాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి అథ్లెటిక్స్ లో నిజామాబాదు విద్యార్తులు హావా

### రాష్ట్ర స్థాయి కి ఎంపిక

**కొనరావుపేట: జనవరి.09(ప్రజా జ్యోతి):** నిజామాబాద్ విద్యార్థులు నిన్నటి రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి లో బ-14, (త్రయతలిన్ )విభాగం లో 2అ‌ఽ, 3తీ‌ఽ లో జైశ్వాల్, హంజాద్, వరుణ్ బ-12 విభాగం లో 2అ‌ఽ, 3తీ‌ఽ లో ఖలీద్, నవదీప్ ఎంపిక అయినట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ బొజ్జ చంద్ర శేఖర్ తెలిపారు.. ఈ పోటీలు రాష్ట్ర స్థాయి ఈ నెల 18 ఆదిలాబాద్ లో జరిగే పోటీలకు వెళ్తున్నట్లు పాఠశాల పీడీ అజయ్ కుమార్ తెలిపారు... ఈ విద్యార్థి ని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పోతుగంటి శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ శ్రీహరి ఏఎంసి వైస్ చైర్మన్ ప్రభాకర్, ఉపసర్పంచ్ లంబ రాజు, ఎపిపిసి చైర్మన్ మంగ వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత మరియు ఉపాధ్యాయ బృందం గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు



# నిధులు ఉన్న పనులు సున్నా

గుట్టపైన ప్రధాన ఆలయంలోని మూలవిరాట్‌కు పూజలు చేస్తున్నట్లు అర్చకులు లక్ష్మణ్

పనుల ప్రారంభం వేళా ఏర్పాటు చేసిన శిలఫలకం

- పనులు నిలిచిపోయి సీసీ రోడ్డు వేయకుండా వదిలేసిన ఘాట్‌రోడ్డు-రామయ్యా..ఇదేమిటయ్యా.--దత్తాత దేవాలయంపై శీతకన్ను
- అభివృద్ధికి నోచుకోని మామిడిపల్లి రాములగుట్ట- నిధులు ఉన్న పనులు సున్నా
- ఘాట్‌రోడ్డు పనులు గాలికొదిలేసిన వైనం--పట్టించుకోని అధికారులు, పాలకులు





**కోనరావుపేట: జనవరి.09(ప్రజా జ్యోతి) :** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం అయిన మామిడిపల్లి శ్రీసీతారామస్వామి ఆలయం అధ్యాత్మిక కేంద్రంగా విరజిల్లుతున్న అభివృద్ధికి నోచుకోవడం లేదు. దత్తాత దేవాలయంగా గుర్తింపు పొందినా ఆలయ పరిసరాల్లోని ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. గత ప్రభుత్వం సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు గుట్టపైకి ఘాట్ రోడ్డు వేసేందుకు రూ.1కోటి 29లక్షలను మంజూరు చేసింది. అయితే పట్టించుకుని పనులు చేసే నాథుడే కరువయ్యారు. ప్రధానంగా రాముల గుట్టపై రాతి గుండు క్రింది కొలువైన శ్రీసీతారామస్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో అధికారుల నిర్లక్ష్యం, పాలకుల వైఫల్యం కొట్టచ్చినట్లు కనబడుతుండగా, నిధులు ఉండి రెండేళ్లుగా పనులు ముందుకు సాగక పోవడంతో భక్తులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అభివృద్ధికి నోచుకోని ఆలయం..** ప్రతి యేటా ఆలయంలో మాఘ అమావాస్య జాతరతో పాటు శ్రీరామనవమి, ముక్కోటి ఏకదాశి వంటి పర్వదినాల్లో వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. అంతేకాకుండా స్వామివారి ఆలయం పచ్చని చెట్లు అహ్లోదకరమైన వాతావరణంలో ఉండడంతో ప్రతి రోజు భక్తులతో కిటకిటాలాడుతుంటుంది. ఈక్రమంలో రామాలయం కనీస వసతుల కొరతతో ఇబ్బందులు పడుతోంది. దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాల్సిన చోట అభివృద్ధి పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో ఆలయ ప్రాంగణం నిరాశ్రయంగా మారుతోంది.

**గాలికొదిలేసిన ఘాట్ రోడ్డు పనులు:** ఆలయం రాముల గుట్టపై ఉండటంతో భక్తులు స్వామివారి దర్శనానికి వెళ్లేందుకు ఘాట్ రోడ్డు అత్యంత అవసరం. కానీ ఆ పనులను గాలికొదిలేసినట్లుగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు. అయితే అసలు కీలకమైన ఘాట్ రోడ్డు నిర్మాణ పనులకు రూ.116లక్షలు, ఆలయం ముందు భాగంలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.13 లక్షలు గత ప్రభుత్వం మంజూరు చేశారు. అయితే ఆలయ ప్రాంగణంలోని ముందు భాగంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేశారు. కానీ గడిచిన రెండేళ్ల నుండి ఘాట్ రోడ్డు పనులు మాత్రం పూర్తి చేయలేదు. దీంతో అధికారుల నిర్లక్ష్యం, పాలకుల శీత కన్నుతో ఆలయం అభివృద్ధికి నోచుకోవడం లేదని, నిధులు ఉన్నా పనులు జరగకపోవడం పట్ల భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**జాతర సమావేశంలోనే హామీలు:** ఆలయ అభివృద్ధి గూర్చి పాలకులకు, అధికారులకు మాఘ అమవాస్య జాతర సమావేశంలో మాత్రమే గుర్తుకు వస్తుంది. సమావేశం పూర్తయి మళ్లీ సమావేశం నిర్వహించే వరకు అటు అధికారులు, ప్రజాప్రతినిధులు కన్నెత్తి చూడరనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే గత ఏడాది మాఘ అమావాస్య సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఘాట్ రోడ్డు నిర్మాణంపై ప్రభుత్వ విప్ , వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేకంగా చర్చించారు. ఘాట రోడ్డు పనులు నిలిచిపోవడానికి కారణాలను సదరు కాంట్రాక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అయినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదు. అయితే వచ్చే నెలలో 18న జరిగే మాఘ అమవాస్య జాతర నిర్వహించనుండగా ఇటీవల సమావేశం అన్ని శాఖలతో కలిసి ఏర్పాటు చేశారు. ఏప్పటిలాగే ఘాట్ రోడ్డు పనుల గూర్చి కాంట్రాక్టర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు తప్ప పనులు ముందుకు వెళ్లేలా చర్యలు తీసుకోలేదు.

**రామయ్య దర్శనానికి రోడ్డు కావాలయా?య..!** ఘాట్ రోడ్డు లేకపోవడంతో గుట్టపై ఉన్న రాములవారిని దర్శించుకోవడం భక్తులకు కష్టసాధ్యంగా మారింది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పండుగల వేళ ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య పెరిగినా సరైన రాకపోకల సౌకర్యాలు లేక ఇక్కట్లు తప్పడం లేదు. పనులు ప్రారంభం కాకుండా కాలయాపన సాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని నిలిచిపోయిన ఘాట్ రోడ్డు పనులను పూర్తి చేయాలని గ్రామస్తులు, భక్తులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు మాటలకే పరిమితం కాకుండా పనులు వేగవంతం చేసి ఘాట్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేస్తేనే రామయ్యకు నిజమైన సేవ చేసినట్లవుతుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**ఆలయాన్ని అభివృద్ధి చేయాలి....-లోకుర్తి శంకర్, వార్డు సభ్యుడు, మామిడిపల్లి:** మామిడిపల్లి రామాలయం వద్ద పెండింగ్‌లో ఉన్న ఘాట్ రోడ్డు పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలి. ఆలయానికి రోజు రోజుకు భక్తుల తాకిడి పెరిగింది. గుట్టపై ఉన్న స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులకు ఇబ్బందిగా మారింది. గుట్టపైకి వాహనాలు వెలితే వృద్ధుడు, వికలాంగులతో పాటు మెట్లపై నుండి నడవలేని వారికి ఇబ్బంది తప్పుతుంది. ప్రధానంగా శ్రీరామ, హనుమాన్ దీక్షల సమయంతో పాటు మాఘ అమవాస్య జాతర రోజున భక్తులకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ చూపి ఆలయాన్ని అభివృద్ధి చేయాలి.






# బడికి దూరన్ని దగ్గర చేసిన బండి పదవ తరగతి విద్యార్థుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నాం

**-బిజె పి మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ**



**కోనరావుపేట: జనవరి.09(ప్రజా జ్యోతి):** బడికి దూరాన్ని దగ్గర చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మంత్రి బండి సంజయ్ అని పదవ తరగతి విద్యార్థుల కళ్ళలో ఆనందం చూస్తున్నామని కోనరావుపేట బిజెపి మండల అధ్యక్షులు ధర్మారం సర్పంచ్ మిర్యాల్కర్ బాలాజీ అన్నారు కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైకిల్లా పంపిని కార్యక్రమాన్ని బిజెపి శ్రేణులు పాఠశాల ఉపాధ్యాయుల తో కలిసి పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడీ కానుక, కరీంనగర్ ఏంపి కేంద్ర హోం సహాయక మంత్రి జన్మ దినాన్ని పురస్కరించుకొని కేంద్ర సిఎస్ ఆర్ నిధులతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఇరవై వేయిల సైకిల్లని ఇవ్వాలన్న ఉద్దేశం తో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైకిళ్లను పంపిణి చేశామని అన్నారు పాఠశాల దూరాన్ని దగ్గర చేసిన భారత ప్రధాని నరేంద్ర మోడీ, కరీంనగర్ ఎంపీ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ లకు ఈ ఘనత దక్కుతుందని అన్నారు. అలాగే విద్యార్థులు చెడు వ్యాసనాలకు దూరంగా ఉండి అత్యధిక ఉత్తీర్ణత సాధించి వారు ఇచ్చిన బహుమతికి విద్యార్థులు తిరిగి బహుమతి ఇవ్వాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రెండు మూడు గ్రామాలకు ఒక్క జిల్లా పరిషత్ పాఠశాల ఉండటం వల్ల విద్యార్థులకు రవాణా సరిగా లేకపోవడం వల్ల సమయానికి పాఠశాలకు చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నారని గమనించిన కరీంనగర్ ఏంపి హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పదోవ తరగతి చదువుతున్న విద్యార్థులకు తన సొంత డబ్బులతో పరీక్ష ఫీజు చెల్లించాడానీ గుర్తు చేశారు కోనరావుపేట మండలంలో మూడు వందల సైకిళ్లను అందించడం తో విద్యార్థుల కళ్ళలో ఆనందం చూస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమం లో వట్టిమల్ల జెడ్ పి పాఠశాల హెడ్ మాస్టర్ జె తిరుపతి రావు,అమ్మ ఆదర్శ పాఠశాల చేర్మెన్ లక్కం లావణ్య,మండల ఏంఇఓ మురళి నాయక్, వట్టిమల్ల సర్పంచ్ గుండ వెంకటేష్, ఉప సర్పంచ్ గంగారాం సంపత్, పాలక వర్గ సభ్యులు, బిజెపి బూత్ అధ్యక్షులు జెట్టి విజయ్ కుమార్,బిజెపి మండల ఉపాధ్యక్షులు ఎడ్ల సుధాకర్, చీకటి మధు, చింతల పర్శరాములు, మండల కార్యదర్శి భైరగోని సురేష్,గొల్లపెల్లి గ్రామ సర్పంచ్ బొంగు ఆమనీ శ్రీకాంత్, ఉప సర్పంచ్ బండ గణేష్ గొల్లపల్లి గ్రామ పాలకవర్గ సభ్యులు బిజెపి నాయకులు జెట్టి హనుమండ్లు, పాలకుర్తి అంజయ్య, కాసార్ల వేణు, దదే జలపతి, గుండ శ్రీకాంత్, బండ శ్రీనివాస్, వంకాయల పోషయ్య, జెట్టి అశ్వంత్, జెశ్వంత్, గుండ సాయి, జెట్టి అభినయ్,ధర్మారం బూత్ అధ్యక్షులు మల్లెవెని విజయ్, అసారి అరుణ్,నాగారం మాజీ సర్పంచ్ సురేందర్ రావు,మర్తణపేట సర్పంచ్ జవ్వాజి శ్రీనివాస్,దుర్గం తిరుపతి, యశోద రాజు, బంటు నవీన్, మల్లేశం, గట్టు గిరీష్, బిజెపి కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇంగ్లీష్ ఒలింపియాడ్ జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన మంథని జెడ్పిహెచ్ఎస్ విద్యార్థి

**- రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విక్రాంత్**




**మంథని, జనవరి 09 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఇంగ్లీష్ ఒలింపియాడ్, ఎడ్యుక్వెస్ట్ టెడ్ టాక్ జిల్లా స్థాయి పోటీల్లో మంథని జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల విద్యార్థి వీ. విక్రాంత్ మొదటి బహుమతి గెలుపొందాడు. పెద్దపెల్లి జిల్లా అప్పన్నపేట లో జిల్లాస్థాయి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు ఇంగ్లీష్ ఒలింపియాడ్, ఎడ్యుక్వెస్ట్ టెడ్ టాక్ జిల్లా స్థాయి పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఇంగ్లీష్ ఒలింపియాడ్ విభాగంలో మంథని జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థి విక్రాంత్ విజేతగా నిలచి ప్రథమ బహుమతి సాధించాడు. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన విక్రాంత్ ఈ నెల 20 న జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనందుకు ఎంపికయ్యాడు. ఈ పోటీలకు గైడ్ టీచర్స్ గా శేషాద్రి, రవీందర్, ఉమామహేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమలత, ఉపాధ్యాయ బృందం అభినందిచారు.

# జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సంబరాలు




**కరీంనగర్ బ్యూరో, జనవరి 9( ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ,ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులుగా కవ్వంపల్లి సత్యనారాయణ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొర్వి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలోశుక్రవారం నగరంలోని తెలంగాణ చౌకు లో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ టి పి సి సి, ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నియమించబడడం సంతోషదాయకమనీ, సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా ఆరు సంవత్సరాలుగా పార్టీ పగ్గాలు చేపట్టి పార్టీ పటిష్టత కోసం ఎంతగానో కృషి చేసినారని, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చేసిన ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను ఎండగట్టి, ప్రజలకు చేరువైనారని, నేడు మానకొండూరు శాసనసభ్యులుగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా ప్రజా పాలన ఫలాలను ప్రజలకు చేరవేస్తున్నారని, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నియామకమైన సత్యనారాయణ కు శుభాకాంక్షలు తెలుపుకరు.ఎండి తాజ్, బానోతు శ్రావన్ నాయక్, అహమ్మద్ అలీ, వెన్నం రజిత రెడ్డి, మూల రవీందర్ రెడ్డి, కుర్ర పోచయ్య, నిహాల్, కర్ర రాజశేఖర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ రహమాన్, పంజాల కృపా సాగర్, సలీముద్దీన్,కుంభాల రాజకుమార్, దన్ను సింగ్, కొమ్రుద్దీన్, అమీర్, స్వప్న శ్రీ, గోపు మల్లారెడ్డి, యనమల మంజుల, దీకొండ శేఖర్, జీడి రమేష్, తోట ఆంజనేయులు, బత్తుల రాజ్ కుమార్, ఇమామ్, అబ్దుల్ బారి, పర్వత మల్లేశం, శ్రీరాముల రమేష్, హైమద్, మమత, గాలి అనిల్ కుమార్, దుబాసి కుమార్, తంగేళ్ల కిరణ్ కుమార్, బషీరుద్దీన్, సుదర్శన్, లక్ష్మణ్, కనకం విద్యాసాగర్, హస్తపురం తిరుపతి, బోయిని కృష్ణబాబు, తప్పట్ల అంజయ్య, మీసాల సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన గనులతోనే సింగరేణికి భవిష్యత్తు

**ఏఐటియుసి అధ్యక్షులు సీతారామయ్య**




**గోదావరిఖని , జనవరి 9(ప్రజా జ్యోతి):** కొత్త గనులు ఏర్పడితేనే సింగరేణికి భవిష్యత్తు ఉంటుందని సంస్థ గుర్తింపు కార్మిక సంఘం కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షకార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య,కొరిమి రాజ్ కుమార్ పేర్కొన్నారు.గురువారం రాత్రి యూనియన్ కార్యాలయంలో ఆర్జీ వన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఇందుకోసం తాము చేసే పోరాటాలకు కార్మిక వర్గం కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో ప్రస్తుతం ఉన్న గనులు మరో నాలుగైదు సంవత్సరాల్లో మూత పడుతాయని,దీని వల్ల ముప్పై ఏళ్ల సర్వీస్ ఉన్న కార్మికుల భవిష్యత్తు అంధకారంలోకి వెళుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.సింగరేణిలో కొత్త గనులు వచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి గుర్తింపు సంఘం ఏఐటియుసి వినతి పత్రం ఇచ్చి నెలలు గడిచినా ఇంత వరకు పట్టించుకోవడం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం 2015 లో ఎం.ఎం.డి.ఆర్ చట్టం ప్రవేశపెట్టిన సమయంలో కేంద్రానికి టిఆర్ఎస్ మద్దతు ఇవ్వడం వల్ల సింగరేణికి గనులు రావడం లేదని వారు ఆరోపించారు.ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కూడా బొగ్గు బ్లాక్ ల కోసం సింగరేణికి దక్కేలా టెండర్ వేసేందుకు అనుమతి ఇవ్వాలని,ప్రైవేటు సంస్థలు,జెన్ కో టెండర్ వేయకుండా అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.సింగరేణిని కాపాడుకునే విధంగా చర్యలు తీసుకోవాలని,కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్,వై.వి.రావు,బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం,నాయకులు గౌతం గోవర్ధన్,ఎంఎగౌస్ పాల్గొన్నారు.

# ప్రత్యక్ష అనుభవంతో విద్యార్థులకు మేలు

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**పీఎంశ్రీ కింద టైడ్స్ కు ఎక్స్ పోజర్ విజిట్**

**ట్రాఫిక్ రూల్స్, వాహనాలు, డ్రైవింగ్ శిక్షణ తదితర అంశాలపై అవగాహన**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, జనవరి - 9(ప్రజాజ్యోతి):** ప్రత్యక్ష అనుభవం విద్యార్థులకు భవిష్యత్ జీవితానికి ఎంతో మేలు చేస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. పీఎంశ్రీ కింద తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో ఉన్న తెలంగాణ ఇన్స్టిట్యూట్ అఫ్ డ్రైవింగ్ స్కిల్స్ (టైడ్స్) కు ఎక్స్ పోజర్ విజిట్ కార్యక్రమాన్ని శుక్రవారం సిరిసిల్ల గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 6వ తరగతి విద్యార్థులకు నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. ప్రత్యక్ష అనుభవం విద్యార్థులకు జీవితాంతం గుర్తు ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా టైడ్స్ లో వివిధ రకాల వాహనాలు, రెండు, నాలుగు వరుసల రహదారులు, సిమ్యులేటర్ వాహనాలపై లైట్ మోటార్ వెహికల్, హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్, వాహనాల, విడిభాగాల పనితీరు, ట్రాఫిక్ నిబంధనలు, డ్రైవింగ్ శిక్షణ ఇస్తున్న తీరును విద్యార్థులు నేరుగా చూసి ఎంతో అనుభూతి చెందారు. తమకు వచ్చిన సందేహాలను టైడ్స్ నిర్వాహకులతో అడిగి తెలుసుకున్నారు. పరిశీలనలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, కో ఆర్డినేటర్లు శైలజ, పద్మజ, వెంకన్న, పాఠశాల హెచ్ఎం శారద, టైడ్స్ బాధ్యులు దురై మురుగన్ తదితరులు ఉన్నారు.

# వృద్ధుల డే కేర్ సెంటర్ లో అన్ని వసతులు కల్పించాలి

-దినపత్రికలు, మ్యాగ్జీన్స్ పెట్టాలి-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

-సిరిసిల్లలోని వృద్ధుల డే కేర్ సెంటర్ పనుల పరిశీలన

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి - 9 (ప్రజాజ్యోతి): వృద్ధుల డే కేర్ సెంటర్ లో అన్ని వసతులు కల్పించాలని జిల్లా సంక్షమ అధికారిని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల పట్టణంలోని సుభాష్ నగర్ లో వృద్ధుల డే కేర్ సెంటర్ ను త్వరలో ప్రారంభించనుండగా, ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. వృద్ధుల డే కేర్ సెంటర్ ను త్వరలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. వృద్ధులకు ఏర్పాటు చేసిన క్యారం బోర్డ్స్, చెస్ ఇతర ఆట వస్తువులు పరిశీలించారు. ఇక్కడ ఎందరు వృద్ధులు సేద తీరవచ్చని ఆరా తీశారు. వృద్ధుల డే కేర్ సెంటర్ లో దినపత్రికలు, వార పత్రికలు, మాస పత్రికలు, కథల పుస్తకాలు అందుబాటులో పెట్టాలని, టీ, స్నాక్స్ అందించేందుకు వంట పాత్రలు, కప్పులు సిద్ధంగా పెట్టాలని సూచించారు. ఫ్లోరింగ్ పై మంచి మ్యాట్ వేయించాలని, ఇతర సామగ్రి తీసుకోవాలని,



ఫిజియో థెరపి, పాలియేటీవ్ సేవలు అందుబాటులో పెట్టాలని ఆదేశించారు. పరిశీలనలో జిల్లా సంక్షమ అధికారి లక్ష్మరాజం, తహసిల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

- కలెక్టర్ ప్రమీల సత్పతి
- కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ఆకస్మిక సందర్శన



రామడుగు,జనవరి09(ప్రజా జ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రామడుగు మండలం వెధిర గ్రామ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా సందర్శించారు.విద్యాలయంలోని వంటగది,స్టోర్ రూమ్,తరగతి గదులను పరిశీలించారు.స్టోర్స్ నిల్వలకు సంబంధించిన పలు రిజిస్టర్ లను తనిఖీ చేశారు.విద్యార్థులకు సిద్ధం చేసిన మెనూ అడిగి తెలుసుకున్నారు.నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం భోజనం,ఇతర ఆహారపదార్థాలుఅందించాలని సిబ్బందిని ఆదేశించారు.పాఠశాల పరిసరాలు, వంటగది పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.పరిశుభ్రమైన తాగునీరు అందించాలని సూచించారు. అపరిశుభ్ర వాతావరణంలో విద్యాలయం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కేజీబీవీ లో ఏర్పాటుచేసిన ఫిర్యాదుల పెట్టెను పరిశీలించారు.ఫిర్యాదుల పెట్టెను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.మహిళా కానిస్టేబుల్ ఆధ్వర్యంలో ఫిర్యాదుల పరిశీలన ఉంటుందని,ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడారు. సిలబస్,బోధించిన పాఠ్యాంశాలు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.పదో తరగతి విద్యార్థులు బోర్డు పరీక్షలకు సంసిద్ధంగా కావాలని సూచించారు.కలెక్టర్ వెంట ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్,జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి ఉన్నారు.



# ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా మురళీ కృష్ణ



కరీంనగర్ టౌన్ జనవరి 9( ప్రజాజ్యోతి): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ 44వ రాష్ట్ర మహాసభలు జనవరి 3 4 5 తేదీలలో శంషాబాద్ లో నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా రాష్ట్ర నలుమూలల నుండి విద్యార్థి నాయకులు దాదాపు 1200 మంది వరకు పాల్గొన్నారు. ఈ మహాసభలలో రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఇందులో భాగంగా రాష్ట్ర అధ్యక్షులుగా డా.రావుల కృష్ణ, రాష్ట్ర కార్యదర్శిగా మాచెర్ల.రాంబాబు ఎన్నికయ్యారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించారు ఇందులో కరీంనగర్ కి చెందిన మురళీ కృష్ణ నీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గా నియమించారు. గతంలో వీరు వివిధ బాధ్యతలో పనిచేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే విధంగా కార్యక్రమాలు చేస్తామని సమాజంలో ఉన్న సమస్యల పట్ల నిరంతరం స్పందిస్తూ విద్యారంగా సామాజిక అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. తమపై నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గా నియమించిన రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు తెలిపారు.ఇరువురి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎముకల సాంద్రత పరీక్షలు

వేములవాడ జనవరి, 9: ప్రజాజ్యోతి.శుక్రవారం రోజున వేములవాడ పట్టణంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు,డాక్టర్. చీకోటి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో మాతృశ్రీ ఆసుపత్రి యందు పట్టణ మరియు పరిసరాల ప్రజలకు బి. ఎమ్. డి. పరీక్షలు ఉచితముగా చేశారు. ఇట్టి కార్యక్రమం లో వంద మంది వరకు ఎముకల సంద్రత పరీక్షలు చేయించుకొన్నారు. ఎముకలలో కాల్షియము తగ్గిన వారికి ఉచితంగా మందులు ఇచ్చారు.. ప్రతి నెలలో ఈ కార్యక్రమం చేపడుతున్నామని డాక్టర్ సంతోష్ తెలిపారు.టెక్నిషియను, రాము మాట్లాడుచు కాలిసియంలోపం, విటమిన్ డి3లోపం, వల్ల ఎముకలు గుల్లబారి మొదట అష్టోపోనియ, తరువాత అష్టోపోరసిస్ గా మారి, ఎముకలలలో బలం లేక విరిగి పోవడం జరుగుతుంది అన్నారు.. చిన్న ప్రమాదంలకు కూడా బొక్కలు విరిగి పోతాయని తెలిపారు.



# బొప్పాపూర్ పీఎం శ్రీ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

ఎల్లారెడ్డిపేట జనవరి 9 (ప్రజా జ్యోతి ):ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం రోజు ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు .తొమ్మిదో తరగతి ,పదో తరగతి పాఠశాల విద్యార్థులు వివిధ రకాల వంటకాలను తయారుచేసిన ప్రదర్శనశాలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మధుమాలతి ప్రారంభించారు. అనంతరము ముందస్తు సంక్రాంతి ముగ్గుల వేడుకలను నిర్వహించారు .పాఠశాల విద్యార్థినిలు ముగ్గులు వేసి ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొదటి ,ద్వితీయ, తృతీయ ఎంపిక చేసి బహుమతికి అందించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మధుమాలతి ,కృష్ణారెడ్డి, సదానందం ,రామ్ మనోహర్ రావు, శ్రీనివాస్ శర్మ, బాలయ్య, రమేష్ నాయక్ ,భాస్కర్ ,మంజుల, పద్మజ ,ఉమామహేశ్వర ,సీఆర్పీలు చంద్రయ్య ,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.





# ఈవీఎం గోదాం తనిఖీ

కరీంనగర్ బ్యూరో, జనవరి 9 (ప్రజాజ్యోతి): జిల్లా కేంద్రశ్రీ కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను శుక్రవారం ఆర్డీఓ కే.మహేశ్వర్ తో రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కే. మహేశ్వర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి కే, రాజిరెడ్డి, బిజెపి పార్టీ ప్రతినిధి దేవి శెట్టి నవీన్ కుమార్, ఎంఐఎం పార్టీ ప్రతినిధి బర్కత్ ఆలీ,సిపిఎం పార్టీ ప్రతినిధి డి.నరేష్ పటేల్ ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పిన అల్ఫోర్స్ ముందస్తు సంక్రాంతి వైభవం

**-పండుగ సంస్కృతి వైభవాన్ని తెలుపుతుంది**

**-అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ టౌన్ జనవరి 9 (ప్రజాజ్యోతి):** సంక్రాంతి పండుగకు భారతదేశంలో ప్రత్యేకత ఉన్నదని మరియు ఈ పండగ ద్వారా పల్లె వాతావరణాన్ని మరియు పల్లె యొక్క వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పడం జరుగుతుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ (గా6 క్యాంపస్), అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ నెక్స్ట్ ( హై స్కూల్ క్యాంపస్), మంకమ్మ తోట అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ లో మరియు భగత్ నగర్ లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఆకాశమే హద్దుగా అన్నట్టు వైవిధ్యంగా వేడుకగా ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ సంక్రాంతి సంబరాల మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణాలలో ఏర్పాటు చేసినటువంటి శ్రీ గోదారంగనాథ స్వామి వారి చిత్రపటానికి పూజా నిర్వహించి జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం సంక్రాంతి పండుగని మరియు ఈ పండుగ ద్వారా సమాజంలో సుభిక్షం నెలకొంటుందని తద్వారా ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవిస్తారని వారు చెప్పారు. సంక్రాంతి వైభవాన్ని చాటి చెప్పే విధంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో చాలా గొప్పగా వేడుకగా ఉత్సవాలను విద్యార్థుల ఆనందోత్సవాల నడుమ జరుపుకోవడం జరుగుతుందని వారు చెప్పారుఅబశ్రీశ్రీ. విద్యార్థులకు సాంస్కృతిక వైభవాన్ని తెలియజేయవలసిన అవసరం ఎంతగానో ఉందని మరియు వాటిని సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనే విధంగా ప్రోత్సాహం అందించాలని తల్లిదండ్రులు సైతం ప్రేరేపించాలని సూచించారు. సంక్రాంతి పండుగను మూడు రోజుల పాటు చాలా గొప్పగా తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాల్లో సైతం నిర్వహించుకోవడం చాలా గొప్ప విషయమని మరియు దేశ విదేశాల్లో సైతం ఈ పండుగ వైభవాన్ని చాలా ఘనంగా జరుపుకుంటారని వారు చెప్పారు.పండగల ద్వారా సంబంధాలు బలపడతాయని మరియు ప్రేమ ఆప్యాయతలు పంచడం జరుగుతుందని వారు చెప్పారు. ప్రధానంగా ఏ పండగ పూట ఈ పండుగ సమయాన శ్రీ గోదా రంగనాథుల కళ్యాణం మరియు సూర్యభగవానునికి ప్రత్యేకమైనటువంటి ఆరాధనలతో పాటు పూజలను నిర్వహిస్తారని చెప్పారు. ఈ పూజ కార్యక్రమాలు చేసిన వారికి శుభఫలాలతో పాటు మహిళలకు మాంగల్యం సిద్ధిస్తుందని పలు పురాణాల ద్వారా తెలుస్తుందని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ పూజా కార్యక్రమాలను పాల్గొని ఆ భగవంతుని కృపకు పాత్రులు కావాలని సూచించారు. పండుగను చాలా విశిష్టంగా పరిగణిస్తారని చెప్పారు, ఈ పండుగలో ప్రత్యేక ఆకర్షణీయమైన ముగ్గులు, పిండివంటలు ప్రదర్శించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు, అదేవిధంగా ప్రాంగణాన్ని అందంగా పల్లె వాతావరణం తలపించే విధంగా అలంకరించి ఆలోచింపజేశారు . సంక్రాంతి పండుగకు సూచికలైన భోగి, నోములు, భోగి పళ్ళు, మంగళ గౌరీవ్రతం తదితర కార్యక్రమాలు ఉత్సాహంగా చేపట్టి పండుగ విశిష్టతను అద్భుతంగా వర్ణించారు. భగత్ నగర్ పాఠశాల ప్రాంగణంలో మేడారం జాతర విశిష్టతను సమ్మక్క సారలమ్మ జాతర వైభవాన్ని చాలా గొప్పగా అందమైన ప్రదర్శనలతో చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# జనవరి 10 నుంచి 16 వరకు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు

**జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి), జనవరి 9:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జనవరి 10 నుంచి 16వ తేదీ వరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవులు ప్రకటించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సెలవుల సమయంలో ఏదైనా పాఠశాలలు నడిపినట్లు లేదా ఉపాధ్యాయులను పాఠశాలలకు రమ్మని ఒత్తిడి చేసినట్లు తమ దృష్టికి వచ్చినట్లయితే సంబంధిత పాఠశాల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే అట్టి పాఠశాలలకు సంబంధించిన పూర్తి వివరాలను ఉన్నతాధికారులకు సిఫారసు చేయాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అన్ని పాఠశాలలు విధిగా సెలవులు పాటించాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలోఉచిత నేత్ర వైద్య శిబిరం




**జగిత్యాల టౌన్, జనవరి09,ప్రజాజ్యోతి:** జగిత్యాల లయన్స్ క్లబ్ ఆఫ్ 2026 జనవరి09 శుక్రవారం రోజున ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో శ్రీ భక్త మార్కండేయ దేవాలయం, పద్మశాలి సేవా సంఘం వారి కార్యవర్గ సహకారంతో స్థానిక జగిత్యాల సంఘ భవనం నందు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీరాముల సుదర్శన్ చార్టర్ ప్రెసిడెంట్ తాటిపాముల వినోద్ కుమార్ డిసి, యంసి హాజరయ్యారు ఈ నేత్ర వైద్య శిబిరం నకు జగిత్యాల పరిసర ప్రాంత ప్రజలు 66 మంది హాజరు కాగా వారిని రేకుర్తి హాస్పిటల్ టెక్నీషియన్ ప్రభాకర్ కంటి పరీక్ష,ఉచిత బ్లడ్ షుగర్ పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరం ఉన్న 27 మందిని గుర్తించి శస్త్ర చికిత్స ఆపరేషన్ గురించి రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచిత బస్సు రవాణా ద్వారా తీసుకు వెళ్లారు జగిత్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు వడ్లగట్ట శంకర్ ప్రధాన కార్యదర్శి గుండేటి గంగాధర్ కోశాధికారి సామర్ల శ్రీహరి, జంబుక రాజు, కొమ్మినేని మల్లేశం, ముల్క గంగాధర్ ,అనుమల్ల విలాస్, మానపురి శ్రీనివాస్, చిలుక రాజన్న,దోపటి దేవదాస్,పద్మశాలి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి గాదాసు రాజేందర్ కోశాధికారి కొక్కుల ప్రభాకర్ ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# హంసిణి డిజి స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**వేములవాడ జనవరి, 9:** ప్రజాజ్యోతి.వేములవాడ పట్టణంలోని హంసిణి డిజి స్కూల్‌లో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పిల్లలకు రంగోలి (ముగ్గుల) పోటీలను ఏర్పాటు చేశారు.పోటీల్లో పాల్గొన్న చిన్నారులు ఎంతో ఉత్సాహంగా రంగురంగుల ముగ్గులను వేసి, మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు సంక్రాంతి పండుగ విశిష్టతను అందంగా ప్రతిబింబించారు. విద్యార్థుల సృజనాత్మకత ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది.ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థినిలకు పాఠశాల కరస్పాండెంట్ నరాల సంతోష్ బహుమతులు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# బెబ్రాస్ ఇండియా ఛాలెంజ్ పరీక్షలో

**ప్రతిభ కనబరిచిన రాచర్ల బొప్పాపూర్ పాఠశాల విద్యార్థులు:**




**ఎల్లారెడ్డిపేట జనవరి 9 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ పీఎం శ్రీ పాఠశాలలో అమెరికన్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈవై స్కిల్ బ్రిడ్జ్ వారి సహకారంతో జాతీయ స్థాయిలో నిర్వహించిన బెబ్రాస్ ఇండియా ఛాలెంజ్ పరీక్షలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాచర్ల బొప్పాపూర్ ఎనిమిదవ, తొమ్మిదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఇన్ఫర్మేటిక్స్ మరియు కంప్యూటేషనల్ ఆలోచనలోని విభిన్న అంశాలు మరియు నైపుణ్యాలపై దృష్టి సారించే టాస్క్‌లను పూర్తి చేసి, ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి. టీ. మధు మాలతి విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, కృష్ణారెడ్డి ,సదానందం ,శ్రీనివాస్, రామ్ మనోహర్ రావు, బాలయ్య భరత్ కుమార్ ,భాస్కర్ రెడ్డి రమేష్, ఉమామహేశ్వరి విజయ అక్బర్ షఫీద్దీన్ మంజుల, రవీందర్ సిఆర్పిలు చంద్రయ్య, ఉపేందర్ ,జిల్లా కో ఆర్డినేటర్ ఎల్. మహేందర్, క్లస్టర్ కో ఆర్డినేటర్ ఎస్. మహేష్ పాల్గొన్నారు..

# పేద ప్రజల సంక్షమమే ప్రభుత్వ ధ్యేయం

**బీమారం జనవరి 9 (ప్రజా జ్యోతి ):** పేద ప్రజల సంక్షమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని భీమారం మండలంలోని ఒడ్యాడ్ గ్రామ సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ అన్నారు. గ్రామంలోని మహిళలకు శుక్రవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ పథకాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. మహిళా సంఘాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు పోతున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు రేవంతన్న సర్కార్ అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంతెన రాజేందర్, దువాస గంగాధర్, ఉడుగుల వివేక్, మ్యాకల మహేష్, బుడుత ప్రమోద్, గంగానర్సయ్య, అశోక్ తదితరులు మహిళలు పాల్గొన్నారు.



# పెండింగ్ జాతర పనులు సకాలంలో పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ డి.వేణు-జనవరి 28 నుంచి 31 వరకు జాతర నిర్వహణ**

**రామగుండం, నీరుకుల్ల గోలివాడ సమక్క సారలమ్మ జాతర నిర్వహణ పై సమీక్షంచిన అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి),, జనవరి- 09:** జిల్లాలో సమ్మక్క సారలమ్మ జాతర పనులు సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రామగుండం గోదావరి నది వద్ద, అంతర్గాం గోలివాడ , సుల్తానాబాద్ లోని నీరుకుల్ల వద్ద నిర్వహించే సమక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్షంచారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ మన జిల్లాలో గోదావరిఖని, గోలివాడ, నీరుకుల్ల ప్రాంతాలలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు 5 లక్షల పైగా భక్తులు రానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, జాతర నిర్వహణకు సంబంధించి జాతర కమిటీకు సంపూర్ణ సహకారం అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జనవరి 28 నుంచి జనవరి 31 వరకు నిర్వహించే సమక్క సారలమ్మ జాతరలో ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని , అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకునే ఈ జాతరను విజయ వంతంగా నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని అన్నారు. జాతర సందర్భంగా పారిశుద్యంనిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, అవసర మైన మేర అదనపు పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జాతర నిర్వహించు ప్రదేశంలో తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించాలని, శుభ్ర పర్చడానికి వ్యక్తులను నియమించాలని, ప్రతి రోజు చెత్తను శుభ్రపర్చుట, స్నానాలు ఆచరించ డానికి షవర్స్, స్త్రీలు దుస్తులు మార్చుకోవడానికి గదులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ దీపాలంకరణ సాయంత్రం నుండి ఉదయం వరకు నిరంతరాయంగా సాగేటట్లుగా చూడాలని అన్నారు. విద్యుత్ అంతరాయం కల్గకుండా జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని, గోదావరి నదీ ప్రాంతంలో సేఫ్టి ఫెన్సింగ్ ఏర్పాటు పనులను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జాతర జరుగు 4 రోజులు వైద్య సిబ్బంది,108 వాహనం, మందులు అందుబాటులో ఉంచాలని, ఫైర్ ఇంజన్ 24 గంటల పాటు షిఫ్ట డ్యూటిలలో అందుబాటులో ఉంచాలని తెలిపారు. జాతర జరుగు ప్రాంతాలలో ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ ఇబ్బంది కల్గకుండా చూడాలని,అవసరమైన చోట సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పుణ్య స్నానాలు చేసే ప్రాఅంతంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ శాఖల సిబ్బందికి భోజన ఏర్పాటు, జాతర ప్రారంభానికి వి.ఐ.పి.ల ఆహ్వానం, పబ్లిక్ అడ్రెస్ సిస్టం ఏర్పాటు, నిర్వహణ వంటి పనులు నిర్వహించాలని, గోదావరిఖని ఆర్టిసి డిపో మేనేజరు జాతర జరుగు ప్రాంతాలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులు భక్తులకు ఇబ్బందులు ఏర్పడకుండా నడపాలని, జాతర పరిసరాల ప్రాంతాలలోని అనుమతి లేని మద్యం దుకాణాలు మూసివేయాలని, పోలీసు భద్రత ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జాతర నిర్వహణ అంశంలో ప్రతి ఒక్క శాఖ తమకు కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ , కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకులు కుమార స్వామి, జిల్లా అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, సింగరేణి, ఎన్టిపిసి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

**మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమంలో డీసీపీ బి.రామ్‌రెడ్డి**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి),, జనవరి 9 :** గంజాయి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా డీసీపీ బి. రామ్‌రెడ్డి పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల నియంత్రణ, ట్రాఫిక్, సైబర్ క్రైమ్, ట్రాఫిక్ నియమాలు తదితర అంశాలపై ప్రజల్లో, ముఖ్యంగా యువత, విద్యార్థుల్లో చైతన్యం పెంచే ఉద్దేశంతో రామగుండం ఎస్టీ కాలనీలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డీసీపీతో పాటు గోదావరిఖని ఏసీపీలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు, యువత ఎట్టి పరిస్థితుల్లోనూ అలవాటు పడకూడదన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబాలు, సమాజం తీవ్రంగా నష్టపోతాయని తెలిపారు. గంజాయి సాగు, వినియోగం, రవాణాకు పాల్పడితే చట్టపరంగా కఠినమైన శిక్షలు తప్పవని హెచ్చరించారు. మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ వినియోగం, రవాణా, అక్రమ వ్యాపారంపై ఏవైనా సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులతో పాటు ప్రజల సహకారం అత్యవసరమని స్పష్టం చేశారు. అలాగే రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు డీసీపీ పలు సూచనలు, హెచ్చరికలు జారీ చేశారు. ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, ఎన్నికల నియమావళి ప్రకారం వ్యవహరించాలని, ఎన్నికల ప్రక్రియను భంగం చేసే అక్రమ కార్యకలాపాలు, వ్యక్తిగత దూషణలు, హింసాత్మక చర్యలకు పాల్పడరాదని స్పష్టం చేశారు. ఏవైనా అనుమానాస్పద ఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఓటు హక్కు వినియోగంలో ఇతరుల హక్కులకు భంగం కలగకుండా గౌరవించాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరి కదలికలపై పోలీసుల నిఘా ఉంటుందని డీసీపీ తెలిపారు. ప్రజల భద్రతతో పాటు శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, రామగుండం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్స్ జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**సుల్తానాబాద్ జనవరి 9 (ప్రజా జ్యోతి):** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వి--107ఏ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం గురువారం మంచిర్యాల పట్టణంలోని శ్రీనివాస గార్డెన్‌లో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తక్షణ మాజీ అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ హాజరై మాట్లాడారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నిరుపేద ఆర్యవైశ్యుల సంక్షమమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు చేపడుతూ, విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో విశేష కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా జిల్లా గవర్నర్‌గా పుల్లూరి బాలమోహన్‌తో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన గవర్నర్‌ను ఘనంగా సన్మానించారు. ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా అల్లంకి లింగమూర్తి, జిల్లా జాయింట్ సెక్రటరీలుగా కాసం సత్యనారాయణ, ఎల్లంకి రాజన్న, జిల్లా ఇన్‌చార్జి (ఉమెన్ ఎంపవర్‌మెంట్)గా బాదం వాణి, జిల్లా ఇన్‌చార్జి (సర్వీస్)గా యాంసాని రమాదేవి, జోన్ చైర్మన్‌గా అల్లంకి హరిష్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. అలాగే వాసవి క్లబ్ సుల్తానాబాద్ అధ్యక్షులుగా రామిడి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా సముద్రాల శ్రావణ్‌కుమార్, కోశాధికారిగా పుల్లూరి రమేష్, ఉపాధ్యక్షులుగా తొడుపునూరి రాజేంద్రప్రసాద్, వాసవి వనిత క్వీన్స్ క్లబ్ సుల్తానాబాద్ అధ్యక్షురాలిగా ఎల్లంకి విజయ, ప్రధాన కార్యదర్శిగా నార్ల మాధవి, కోశాధికారిగా కొమురవెల్లి చంద్రకళ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ పుల్లూరి బాలమోహన్ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వాసవి క్లబ్స్ సేవా సంప్రదాయాన్ని మరింత విస్తరించి సమాజ హితానికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# కొత్త పేటలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి దంపతులు**



**ఎండపల్లి, జనవరి 9,(ప్రజా జ్యోతి):** మండలంలోని కొత్తపేట గ్రామంలో ముందస్తు సంక్రాంతి సంబరాలను కొత్తపేట పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి దంపతులు హాజరై ,వీక్షంచారు,,ఇందులో భాగంగా పిల్లలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. పిల్లలకు భోగి పళ్ళు పోయడం,హరిదాసు కీర్తనలు,సంప్రదాయ వేషధారణలతో పిల్లలు అలరించడం జరిగినది. అనంతరం. తదుపరి ముగ్గుల పోటీలో గెలుపొందిన ,హరిదాసు వేషధారణ వేసిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమానికి కొత్తపేట గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి దంపతులు, ఉన్నత పాఠశాల కొత్తపేట ప్రధానోపాధ్యాయురాలు రాజమణి ప్రాథమిక పాఠశాల కొత్తపేట ప్రధానోపాధ్యాయురాలు సూర్యకుమారి ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ,

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**మేడిపల్లి జనవరి 9 (ప్రజా జ్యోతి ):**
సంక్రాంతి పండుగ సందర్భంగా మేడిపల్లి మండల కేంద్రంలో ని స్థానిక పివిఆర్ గార్డెన్ లో ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలలో మేడిపల్లి భీమారం రెండు మండలాల ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అందమైన రంగవల్లులు వేసిన మొదటి, రెండవ, మూడవ స్థానాలలో గెలుపొందిన ఆడపడుచులకు ఆకర్షణీయమైన బహుమతులు అందించడం జరుగుతుందని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దయాకర్ తెలిపారు. న్యాయ నిర్ణేతలు గా మేడిపల్లి, భీమారం రెండు మండలాల ఎంపీడీవోలు అంజుమ, నిరజ లు వ్యవహరించనున్నారు. ముఖ్య అతిథులుగా మేడిపల్లి ఎస్సై మాద శ్రీధర్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు.మీరు సప్రదించవలసిన ఫోన్ నంబర్స్రాజేశ్వరి 9666062358,భార్గవి. 7997498740,రమ. 9381132125ఈ నంబర్స్ కాల్ చేసి మీ టోకెన్ బుక్ చేసుకోగలరు.

# రక్తదానం ప్రాణదానం


**కోరుట్లలో సేవాదళ్ యువకుడి మానవత్వం**

**కోరుట్ల, జనవరి 9** ప్రజాజ్యోతి:రక్తదానం మరో ప్రాణానికి జీవం పోస్తుందని నిరూపించారు కోరుట్ల పట్టణానికి చెందిన ఓ యువకుడు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచి తన ఉదారతను చాటుకున్నారు.వివరాల్లోకి వెళ్తే కోరుట్ల పట్టణానికి చెందిన నీలి గంగు (60) అనే వృద్ధురాలు స్థానిక శివ సాయి ఆసుపత్రిలో శస్త్రచికిత్స నిమిత్తం చేరారు. ఆమెకు అత్యవసరంగా 'బి పాజిటివ్' రక్తం అవసరమైంది. రక్తం దొరకక ఇబ్బంది పడుతున్న సమయంలో, కుటుంబ సభ్యులు కోరుట్ల సేవాదళ్ అధ్యక్షులు పుప్పాల నాగరాజును సంప్రదించారు.సమాచారం అందుకున్న వెంటనే నాగరాజు, సేవాదళ్ ప్రధాన కార్యదర్శి జాప రామ్ నివాస్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ఆలస్యం చేయకుండా స్పందించిన రామ్ నివాస్, ఆసుపత్రికి చేరుకుని తన ఆరవసారి రక్తదానం చేశారు. సకాలంలో రక్తం అందడంతో వైద్యులు వృద్ధురాలికి విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించారు. ఆమె ప్రస్తుతం ప్రాణాపాయం నుంచి బయటపడినట్లు వైద్యులు వెల్లడించారు.ఆపత్కాలంలో స్పందించి రక్తాన్ని అందించిన జాప రామ్ నివాస్‌ను పేషెంట్ కుటుంబ సభ్యులు మరియు సేవాదళ్ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడిన పుణ్యం దక్కుతుంది. ప్రస్తుత రోజుల్లో యువత రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలి. ప్రజల అవసరాల కోసం, సేవ కోసం సేవాదళ్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది అని పేర్కొన్నారు.



# తాజా మాజీ జెడ్పిటిసి కుటుంబానికి పరామర్శ

**బుగ్గారం జనవరి09 (ప్రజాజ్యోతి):**
బుగ్గారం మండల తాజా మాజీ జెడ్పిటిసి బాదినేని రాజేందర్ తండ్రి బాధనేని రాజమల్లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వారి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి మీ వాళు ్ళ అర్పించి ప్రకట సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేముల సుభాష్, మండల ఉపాధ్యక్షులు నగనూరి సర్వాగౌడ్, నాయకులు నీలం సంతోష్, గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ విద్య స్కూల్ లో ముందోస్తు సంక్రాంతి సంబరాలు

**-అంగరంగ వైభవంగా ముందోస్తు సంక్రాంతి వేడుకలు**




**జగిత్యాల రూరల్, జనవరి 09, ప్రజాజ్యోతి:**
తెలుగువారి అతిపెద్ద పండుగైన మకర సంక్రాంతిని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా లోని జగిత్యాల రూరల్ మండలం మొరపెల్లి గ్రామంలోని శ్రీవిద్య స్కూల్ లో 2026 జనవరి 09 శుక్రవారం రోజున సంక్రాంతి సంబరాలు' అత్యంత వైభవంగా జరుపుకున్నారు పాఠశాల ప్రాంగణమంతా పల్లె వాతావరణాన్ని తలపిస్తూ, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచింది. మన సాంస్కృతి సంప్రదాయలను భావితరాలకు అందించాలనే ఉద్దేశ్యం తో పాఠశాల యజమాన్యం ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సంక్రాంతి వేడుకల కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల ఉత్సాహం ఉరకలేసింది తదుపరి పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన భోగి మంటల కార్యక్రమంలో అందరూ పాల్గొని పాత జ్ఞాపకాలను వీడి కొత్త వెలుగులు వైపు సాగాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలిపారు ఈ వేడుకల్లో విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి అలాగే చిన్నారులు చేసిన సందడి పాఠశాల లో పండుగ వాతావరణాన్ని ముందే తీసుకొచ్చింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు మన మూలమైన వ్యవసాయం, పండగల విశిష్టత లను తెలిపి విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో రైతుల కష్టాన్ని విద్యార్థులకు తెలియ చేస్తు రైతులు పంటలు పండించే విధానం రైతు కష్టం, ప్రకృతి ప్రాముఖ్యతను పండుగ విశిష్టతలను తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల కరెస్పాండెంట్ వెంకట రమణ మాట్లాడుతూ భావితరాలకు మన సంస్కృతి సంప్రదాయాలను అందించడమే ఈ వేడుకల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. సంప్రదాయ వేషధారణ విద్యార్థులందరూ పట్టు వస్త్రాలు, లంగా ఓణి వంటి సంప్రదాయ దుస్తుల్లో హాజరై సందడి చేశారు. రంగవల్లికల పోటీలలో పాఠశాల విద్యార్థినులు రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలతో ఆవరణను ముస్తాబు చేశారు.భోగి మంటలు భోగి పళ్ళ శాస్త్రీయ పద్ధతిలో భోగి మంటలు వేసి, చిన్నారి విద్యార్థులకు భోగి పళ్ళు పోసి ఆశీర్వదించారు అలాగే పతంగుల పండుగ ఆకాశమంతా రంగురంగుల పతంగులతో నిండిపోయింది. విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో గాలిపటాలు ఎగురవేశారు ఈ ముందోస్తు సంక్రాంతి వేడుకల్లో విద్యార్థిని విద్యార్థుల తో పాటు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం (ఐ ఎన్ టీ యూ సీ అనుబంధం) 2026 నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ

**జగిత్యాల టౌన్, జనవరి 09,ప్రజాజ్యోతి:**
జగిత్యాల జిల్లా విద్యుత్ ప్రగతి భవన్ కార్యాలయం నందు శుక్రవారం రోజున ఎస్ ఈ సుదర్శనం చేతుల మీదుగా 2026 నూతన సంవత్సర డైరీ నీ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ మాట్లాడుతూ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నిత్య జీవితంలో డైరీ ఆవశ్యకతను వివరిస్తూ రోజు డైరీ రాసుకునే అలవాటుతో మానసిక ఆరోగ్యం బాగుంటుందని,ఆందోళన ఒత్తిడి తగ్గుతుందని డైరీ రాయడం వల్ల రాసే నైపుణ్యం పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టీ యూ సీ జిల్లా అధ్యక్షుడు రాంజీ నాయక్, అలిశెట్టి శంకర్, రాజమల్లు, ప్రమోద్, ప్రకాష్, బాబాన్న, రవీందర్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# నిషేధిత చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

**మండల వ్యాప్తంగా గాలిపటాల తాత్కాలిక విక్రయ కేంద్రాల తనిఖీలు**

**ఎస్సై పి.ఉదయ్ కుమార్**




**ఎండపల్లి,జనవరి 9,(ప్రజా జ్యోతి):**
నిషేధిత చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని వెల్గటూర్ ఎస్సై పి.ఉదయ్ కుమార్ తెలిపారు,జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, శుక్రవారం రోజున వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ ఉదయ్ కుమార్, సిబ్బంది ఆధ్వర్యంలో నిషేధిత చైనా మాంజా విక్రయాలపై వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల గాలిపటాల దుకాణాలు, స్టేషనరీ షాపులు,తాత్కాలిక విక్రయ కేంద్రాలను విస్తృతంగా తనిఖీ చేయటం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై పి.ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, చైనా మాంజా వల్ల మనుషులకు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు, చిన్నారుల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని గాలిపటాల విక్రయ కేంద్రాల నిర్వాహకులకు తెలియజేయడం జరిగింది. అలాగే, ఎవరైనా నిషేధిత చైనా మాంజాను విక్రయించినా, నిల్వ ఉంచినా, రవాణా చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

# కోరుట్లలో తుపాకుల కలకలం

- కోరుట్లలో ఎయిర్టెల్ ఉద్యోగులపై తుపాకులు,కత్తులతో బెదిరింపులు
- రూ. 10 లక్షల డిమాండ్,30 వేల వసూలు,ముగ్గురు అరెస్ట్
- ఎయిర్ గన్స్, తల్వార్ స్వాధీనం ఎస్పీ ఆదేశాలతో మెరుపు ఆపరేషన్
- భవిష్యత్‌లో బెదిరింపులకు పాల్పడితే పీడీ యాక్ట్ తప్పదని హెచ్చరిక
- ప్రధాన నిందితుడికి గుండె నొప్పి పేరిట హైడ్రామా - ఎయిర్టెల్ ఉద్యోగులను బెదిరించిన వీడియోలు వైరల్



**కోరుట్ల, జనవరి 09 ప్రజాజ్యోతిః**
కోరుట్ల పట్టణంలో రెండు రోజులుగా'తుపాకులు..తల్వార్లలతో బెదిరించిన ఒక ముఠా గురించిన ఒక వార్తా కలకలం రేపుతోంది.! అయితే..కోరుట్ల పట్టణంలో వ్యాపార వర్గాలను భయభ్రాంతులకు గురిచేస్తున్న బెదిరింపు సంస్కృతిపై పోలీసులు కఠినంగా వ్యవహరించారు. ఎయిర్టెల్ నెట్వర్క్ సర్వీసులు నిర్వహిస్తున్న ఉద్యోగులను తుపాకులు, కత్తులతో వీడియో కాల్ ద్వారా బెదిరించి భారీ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసిన ముగ్గురు వ్యక్తులను కోరుట్ల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.కోరుట్ల ఏరియాలో ఎయిర్టెల్ నెట్వర్క్ బిజినెస్ కొనసాగించాలంటే కోరుట్ల మొబైల్ అసోసియేషన్ పేరిట రూ.10 లక్షలు చెల్లించాల్సిందేనని, లేదంటే వ్యాపారం చేయనివ్వమని బెదిరింపులకు పాల్పడినట్లు బాధితులు ఫిర్యాదు చేశారు. తుపాకులు, కత్తులు చూపిస్తూ వీడియో కాల్ చేయడంతో భయాందోళనకు గురైన ఎయిర్టెల్ సిబ్బంది, ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్ ద్వారా రూ.30 వేల రూపాయలు పంపించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటనపై ఎయిర్టెల్ డివిజనల్ డిస్ట్రిబ్యూటర్ దండ బోయిన అరుణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోరుట్ల పీఎస్‌లో మార్త శివకుమార్,భోగ శ్రీనివాస్,అడ్డగట్ల సురేష్ అనే ముగ్గురిపై కేసు నమోదు చేసినట్టు కోరుట్ల సిఐ



సురేష్ బాబు తెలిపారు.**జగిత్యాల ఎస్పీ సీరియస్.!**జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, మెట్టుపల్లి డీఎస్పీ ఏ. రాములు ఆధ్వర్యంలో కోరుట్ల సీఐ బి. సురేష్ బాబు, ఎస్సై ఎం. చిరంజీవి రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిన్న సాయంత్రం నిందితులను అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి ఒక ఎయిర్ గన్ రైఫిల్,ఒక ఎయిర్ గన్ పిస్టల్,ఒక తల్వార్,మూడు చిన్న కత్తులు బెదిరింపులకు ఉపయోగించిన సెల్‌ఫోన్లు స్వాధీనపర్చుకున్నారు. నిందితులను శుక్రవారం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.**బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవుః**ఈ సందర్భంగా సీఐ బి. సురేష్ బాబు మాట్లాడుతూ.. భవిష్యత్తులో కోరుట్ల పట్టణంలో వ్యాపారస్తులు, రియల్టర్లు, రైస్ మిల్లర్స్ లేదా ఇతర వర్గాలను బెదిరించి డబ్బులు వసూలు చేసే ప్రయత్నం చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అవసరమైతే రౌడీషీట్లు ఓపెన్ చేసి, పీడీ యాక్ట్ నమోదు చేస్తాం అని స్పష్టం చేశారు.**రిమాండ్ కు ముందు ప్రధాన నిందితుడికి గుండెనొప్పి హైడ్రామా.!**అయితే.. అరెస్టు.. రిమాండ్ కు ముందు ప్రధాన నిందితుడు కు గుండెనొప్పి వచ్చిందని కాసేపు హైడ్రామా జరిగింది.స్థానిక ఆదిత్య హాస్పిటల్ కు తరలించి చికిత్స అందించే ప్రయత్నం చేశారు.అదంతా ఫేక్ అని తేలడంతో పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే ఆయన్ని రిమాండ్ కు పంపించారు.కాగా..కోరుట్లలో ఎప్పుడూ లేందీ, ఇప్పుడు కొత్తగా తుపాకులూ,కత్తులు,తల్వార్ల సంస్కృతి ఏందన్న విషయమై పోలీసులు సీరియస్ గా చర్యలు చేపట్టినట్టు తెలియవచ్చింది.ఇదిలా ఉండగా.. నిందితులు హై డ్రామా క్రియేట్ చేసిన పోలీసులు ససేమిరా అని నిందితులను రిమాండ్ కే పంపించడం చర్చానీయాంశమైంది.

# జ్యోతి బిల్డింగ్ బ్లాక్స్ ప్లే స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

- మన సంస్కృతి ప్రతిబింబంగా ఘనంగా నిర్వహణ-అంబరాన్ని తాకిన ముందస్తు సంక్రాంతి వేడుకలు





**జగిత్యాల టౌన్, జనవరి 09,ప్రజాజ్యోతిః**
జగిత్యాల పట్టణంలోని జ్యోతి బిల్డింగ్ బ్లాక్స్ ప్లే స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలు సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం రంగురంగుల ముగ్గులు, మామిడి తోరణాలు, చెరకు దండలు, దీపాలతో మన భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా అలంకరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సంక్రాంతి వంటి పండుగలు రైతు కష్టానికి గౌరవం తెలియజేయడమే కాకుండా, ప్రకృతితో మన అనుబంధాన్ని గుర్తుచేస్తాయి. భోగి మంటలు పాత ఆలోచనలను వదిలి కొత్త ఆశలు, కొత్త ఆరంభాలకు సంకేతంగా నిలుస్తాయి. ముగ్గులు, సంప్రదాయ వస్త్రధారణ, సాంప్రదాయ ఆహార ప్రదర్శనలు మన సంస్కృతి విలువలను విద్యార్థులకు అవగాహన కల్పించాయి.విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని సాంప్రదాయ నృత్యాలు, పాటలు, చిన్న నాటికల ద్వారా మన సంస్కృతిలోని ఐక్యత, పరస్పర గౌరవం, విలువలను ప్రదర్శించారు. చిన్నారులు పొంగలి కుండ చుట్టూ నృత్యాలు చేస్తూ సంక్రాంతి సంబరాలకు మరింత ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయంలో సంక్రాశీతి ఒక ముఖ్యమైన పండుగని సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే సమయం లో సంక్రాంతి పండగ పర్వదినశీ జరుపుకొని ఇళ్ల ముందు కల్లాపి జల్లి గొబ్బేమ్మ లతో వాకిళ్ళు అలంకరించి హరిదాసుల, గంగి రెద్దుల విన్యాసాలతో పండుగ వాతావరణం సంతరించుకొంటుంద ని, పతంగుల పోటీలను నిర్వహిస్తారు. పతంగులకు ఉపయోగించే మాంజా ధారమును ప్రభుత్వం నిషేధించింది దీని ద్వారా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని మాంజా ద్వారమును ఎవరు ఉపయోగించకూడదని అన్నారు. అనంతరం విద్యార్థులు భోగి మంటలు వేసి రక రకాల ముగ్గులు వేసి పాఠశాల లో సంక్రాంతి శోభను నింపారు.విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.భారతీయ సంస్కృతి వైవిధ్యంలో ఏకత్వాన్ని ప్రతిబింబిస్తుందని, పండుగలు మన జీవన విధానానికి మూలస్తంభాలని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సంస్కృతిపై గౌరవం, ఆత్మవిశ్వాసం సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాలలో గదుల కొరత తీరుస్తాం

**బుగ్గారం జనవరి 9(ప్రజాజ్యోతి):** చిన్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో



ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో తరగతి గదుల కొరత మరియు ఇతర సమస్యలు లేకుండా చేస్తామని గ్రామ సర్పంచ్ గట్టు శారద అన్నారు. ఈ మేరకు నూతనంగా సర్పంచ్ గా గెలుపు పొందిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం విందు భోజనం ఏర్పాటు చేసి వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం పాఠశాలలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేముల సుభాష్, ఉపాధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్ ఉపసర్పంచ్ చట్ట శ్రీనివాస్, నాయకులు బుర్ర రమేష్ కుంటాల నాగరాజు గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చీరలు పంపిణీ చేసిన మేడిపల్లి సర్పంచ్ మకిలిదాస్



**మేడిపల్లి జనవరి 09 (ప్రజా జ్యోతి):**
చీరల పంపిణీలో భాగంగా మేడిపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ మకిలి దాస్ మహిళా సంఘ సభ్యులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘ సిఏలు భార్గవి, రమ, ఫీల్డ్ అసిస్టెంట్ సంగీత గాడిపెల్లి బాబు, కో ఆప్షన్ ఆన్సర్ మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల గుల్లకోటలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

**భవిష్యత్తు తరాల వారికి గుర్తుండేలా,మన,సాంప్రదాయలు,పండుగలు, నిర్వహించడం ఆనందంగా ఉంది,**

**ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి,**

**ఎండపల్లి,జనవరి 9, (ప్రజాజ్యోతి)ః**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని గుల్లకోట ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి అతిపెద్ద పండుగ అయిన సంక్రాంతిని పంటకోత తర్వాత చేసుకుంటారని అందమైన రంగవల్లులు గంగిరెద్దులు హరిదాసులు పిండివంటలు చేసుకుని ఆనందంగా గడుపుతారని ప్రకృతికి సంబంధించిన ఈ పండుగ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమైనదని తెలిపారు ఈ సందర్భంగా పాఠశాలలో రంగవల్లుల పోటీ పతంగుల పోటీలు నిర్వహించినట్లు , భవిష్యత్ తరాల వారికి మన సాంప్రదాయాలు పండుగలు కట్టుబాట్లు గుర్తుండేలా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ రమాదేవి ఆర్ మాలతి వి ప్రశాంత్,ఎన్ నరేష్ కుమార్,కే కృష్ణారెడ్డి, పూర్వ ప్రాథమిక శిక్షకురాలు శిరీష, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు .



# కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలిచిన ప్రజా ప్రభుత్వం

**- నాడు తక్షణ సహాయం నేడు ఆర్థిక భరోసా**

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి అడ్లూరికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**మల్యాల,జనవరి 8,(ప్రజా జ్యోతి:** కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు ప్రజా ప్రభుత్వం అండగా నిలిచింది. కొండగట్టు హనుమాన్ విగ్రహం వద్ద గల దుకాణ సముదాయానికి గత నెలలో షాక్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం జరిగి లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగి వాటి యజమానులు కట్టుబట్టలతో రోడ్డు పాలు అయినా విషయం అందరికీ విధితమే. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి బాధితులను పరామర్శించి తక్షణ సహాయంతో పాటు అండగా ఉంటామని మాట ఇవ్వడం జరిగింది. నాడు ఇచ్చిన మాట ప్రకారం నేడు మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సంక్షమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహాయంతో ఇట్టి విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. సంక్షమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవ చూపించడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ప్రజా ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. కొండగట్టులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 83 లక్షల 12 వేల రూపాయలు అదేవిధంగా విద్యుత్ శాఖ నుండి 29 లక్షల రూపాయలు డి ఆర్ డి ఓ ద్వారా మరో 10 లక్షలు కలిపి 38 మంది బాధితులకు మొత్తం ఒక కోటి 12 లక్షల 12 వేల రూపాయల నష్టపరిహారాన్ని సంక్షమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి శుక్రవారం కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ లక్షలాది రూపాయలు అప్పుచేసి సామాగ్రి తెచ్చుకున్న దుకాణదారులు అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన దుస్థితిని చూసి ప్రజా ప్రభుత్వం వెంటనే స్పందించిందన్నారు. ప్రమాద కట్టను తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. జిల్లా అధికారుల ద్వారా సమగ్ర నివేదిక సమర్పించడంతో బాధితులను ఆదుకునేందుకు నిధులు విడుదల అయ్యాయని తెలిపారు. కొండగట్టు ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితులు మళ్ళీ యధావిధిగా వ్యాపారం చేసుకునేలా భవిష్యత్తులో కూడా ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా నిలుస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ అందిన ఆర్థిక సహాయంతో పాటుగా ఐదు మహిళా సంఘాలకు 25 లక్షల వడ్డీ లేని రుణాన్ని మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకును ఆదుకోవడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దీనికి సహకరించిన సంక్షమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు,మండల స్థాయి అధికారులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిడిఎన్ నూతన కార్యవర్గ సభ్యులకు ఘన సన్మానం

**అర్చకుల సంక్షమమే, ప్రాధాన్యం**

**డి డి ఎన్ అధ్యక్షులు, పర్వతగిరి ప్రశాంత్ శాస్త్రి**




**ఎండపల్లి,జనవరి 9 (ప్రజాజ్యోతి) :** నూతనంగా ఎన్నికైన డిడిఎన్ ధూప దీప నైవేద్య ఆలయాల అర్చకుల కార్యవర్గానికి ఘన సన్మానం జరిగింది, శ్రీ రామాంజనేయ స్వామి ఆలయం వెల్గటూర్ నందు తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేవిసీ అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సమావేశంలో వెల్గటూర్,ఎండపల్లి ఉమ్మడి మండలాల డిడిఎన్ అధ్యక్షులు పాల్గొన్నారు, ముందుగా అర్చకుల పరిచయ కార్యక్రమం నిర్వహించి తరువాత నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గాన్నీ గంగు ఉపేంద్ర శర్మ సన్మానించారు,,అనంతరం అర్చకుల సంక్షమం అవసరాల గురించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు,నూతన పాలక వర్గాన్ని ఆశీర్వదించారు, అనంతరం గంగు ఉపేంద్ర శర్మ ను నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు సన్మానించారు, ఈ సందర్భంగా డిడిఎన్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు పర్వతగిరి ప్రశాంత్ శాస్త్రి మాట్లాడుతూ, అర్చకుల సంక్షమమే మొదటి ప్రాధాన్యమని తెలిపారు, ఈ కార్యక్రమంలో , తెలంగాణ అర్చక ఉద్యోగ సంక్షమ బోర్డు సభ్యులు జక్కాపురం నారాయణస్వామి, జగిత్యాల జిల్లా డిడిఎన్ అధ్యక్షులు నాగరాజు మహేంద్ర చర్య, ఉమ్మడి వెల్గటూర్ మండల డిడిఎన్ అధ్యక్షులు పర్వతగిరి ప్రశాంత్ శాస్త్రి, కోటిలింగాల ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పదిరే నారాయణరావు, కార్యవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు,

# ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బోర్డు స్పెషల్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీ



**జగిత్యాల టౌన్, జనవరి 09,(ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణం లోని ఎస్ కేఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం రోజున ఇంటర్మీడియట్ బోర్డు నుండి ఆకస్మిక తనిఖీ కి వచ్చిన స్పెషల్ ఆఫీసర్ రమణ రావు జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో,రాబోయే ఐపిఈ మార్చ్ 2026 ప్రాక్టికల్ ఎగ్జామ్స్ కు సంబంధించిన మౌలిక వసతులు, లాబొరేటరీస్ బలోపేతం చేయడం కొరకు కమిషనర్ మంజూరు చేసిన నిధి నుండి కావలిసిన కెమికల్స్, లిక్విడ్స్ ,పరికరాలు వాటిని సమకూర్చుకోవడానికి గాను జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల ల ప్రిన్సిపల్స్ తో సమావేశం ఏర్పాటు చేసి, అనేక విషయాలపై చర్చించి, అవసరమైన సూచనలు చేశారు. ఇందులో భాగంగా సారంగాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ను తనిఖీ చేయడం జరిగింది. అలాగే విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ పరీక్షల సన్నద్ధత కొరకై తగిన సూచనలు చేశారు.జిల్లా కేంద్రం లోనీ ఎస్ కేఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరిగిన సమావేశంలో జిల్లా విద్యాధికారి బీ. నారాయణ,వివిధ కళాశాల ల ప్రిన్సిపల్స్,ఇంచార్జి ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

# జగిత్యాల ప్రెస్ క్లబ్ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) కార్యవర్గానికి ఆశీర్వచనం



**జగిత్యాల టౌన్, జనవరి 09,(ప్రజాజ్యోతి:** జగిత్యాల ప్రెస్ క్లబ్ నూతనంగా ఎన్నికైన టియూడబ్ల్యూజె (ఐజెయూ) అనుబంధ జగిత్యాల ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితా మాత ఆలయ ఫౌండర్ చెల్లం స్వరూప సత్తయ్య శుక్రవారం మర్యాదపూర్వకంగా ఆలయానికి ఆహ్వానించినారు.ఈ నేపథ్యంలో ఆలయం లో వేద బ్రాహ్మణుల చేత ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం కార్యవర్గ సభ్యులందరికి ఆ సంఘ బాధ్యులు శుభాకాంక్షలు తెలిపి,వేద బ్రాహ్మణులచే ఆశీర్వచనాలు, స్వామి వారి ప్రసాదాలు అందించి, ఆలయ ట్రస్టీ, చైర్పర్సన్ చెల్లం స్వరూప సత్తయ్యలు కండువాలు కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బొద్దున పల్లి మల్లేశం,కోశాధికారి బోయిని పల్లి శ్రీధర్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కదార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శి గడ్డం నారాయణ రెడ్డి, కార్యవర్గ సభ్యులు నీరటి గంగాధర్, ఎల్ల క్రాంతి కుమార్, వాసం రఘు కుమార్,కట్కూరి సంతోష్ లు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన తప్పవు

**రాజారాంపల్లిలో, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**

**ఎస్సై పి. ఉదయ్ కుమార్**

**ఎండపల్లి, జనవరి 9, (ప్రజా జ్యోతి):** మండలంలోనీ రాజారాంపల్లి కూడలి వద్ద వెల్గటూర్ ఎస్సై పి.ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ,మద్యం సేవించి వాహనం నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మైనర్లు వాహనాలు నడిపితే యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహనదారులు హెల్మెట్, లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలు నివారించాలని సూచించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ తనిఖీల్లో, ఏఎస్సై శ్రీనివాస్, కానిస్టేబుల్ లు,రత్నసాగర్, నరేష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు,



# ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా గుర్రం నర్సయ్య



**కొడిమ్యాల,జనవరి 09,(ప్రజాజ్యోతి):** కొడిమ్యాల మండల ఉప సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా గుర్రం నర్సయ్య,ఉపాధ్యక్షులుగా జిడిగే సాయి కుమార్,గంగుల శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా సంతోష్ కుమార్,సహాయ కార్యదర్శిగా ప్రశాంత్,కోశాధికారిగా మల్లేశం తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.అనంతరం నర్సయ్య మాట్లాడుతూ ఉప సర్పంచ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,ఏకగ్రీవానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# వేణుగోపాల స్వామి వారి ఆలయంలో శ్రీ ధనుర్మాస ఉత్సవ సందర్భంగా లోక కళ్యాణ ఉత్సవం



**జగిత్యాల టౌన్,జనవరి 09,(ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణం లోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత మదన వేణుగోపాల స్వామి వారి ఆలయంలో శ్రీ ధనుర్మాస ఉత్సవ సందర్భంగా లోక కళ్యాణార్థమై భగవత్ భాగవత ఆచార్య అనుగ్రహ ప్రాప్తికి 2026 జనవరి09 శుక్రవారం 9 వ రోజు నవాహినిక, ఏక కుండాత్మక, శ్రీయాగం నిర్వహించారు.ఆలయం లో స్వామి వారికీ విశేష మైన క్షరాభిషేకం,మహా పూర్ణాహుతి, కుంభ వుద్వాసన, కుంభ సంప్రోక్షణ, మహదాశీర్వచనం, ఆచార్య మంగళాశాసనం, మహా పూర్ణాహుతితో కార్యక్రమాలు ముగిసాయి.కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదా వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో అర్చకులు నంబి నర్సింహా చార్యులు,( చిన్న స్వామి ) నంబి విష్ణువర్ధనాచార్యులు, తిగుళ్ల సూర్యనారాయణ శర్మ, సూరజ్ శర్మ, అజయ్ శర్మ,రాధాకృష్ణ శర్మ, శ్రీరంగ వైభవ్, విష్ణు చరణ్, నవీన్ శర్మ, రాఘవ శర్మ, అజిత్ కుమార్ శర్మ, టీవీ సూర్యం, కళా శ్రీ గుండేటి రాజు,సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేటను అభివృద్ధి చేసింది..చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే

**ఎమ్మెల్యే మాధవరెడ్డి**

**-బూటకపు మాటలతో రాష్ట్రాన్ని,నర్సంపేట నియోజకవర్గాన్ని అభాసు పాలు చేసిన బిఆర్ఎస్**

**-మున్సిపాలిటీ ఎన్నికల్లో 30 స్థానాల్లో కాంగ్రెస్ దే విజయం**





**నర్సంపేట జనవరి 9 (ప్రజా జ్యోతి ):** నర్సంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయడంతో పాటు పట్టణంలోని అభివృద్ధి పనులను చేస్తున్నామని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాలలో ఇద్దరు చైర్మన్లు ఉన్నప్పటికీ అధికారం ఎమ్మెల్యే ఉన్నప్పటికీ తట్టెడు మట్టి కూడా పోయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల్లోనే పట్టణంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని దాదాపు 80 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం జరుగుతున్నాయని నర్సంపేట పట్టణంలో పోలీస్ స్టేషన్ నుండి మాదన్నపేట వరకు 60 ఫీట్ల సిసి రోడ్డు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణానికి 9 కోట్ల రూపాయలను మంజూరు చేసి పనులు ప్రారంభించామని అంతర్గత పట్టణంలో 40 కోట్లతో డ్రైనేజీ పనులు సిసి రోడ్లు నిర్మాణం జరుగుతున్నాయని మహేశ్వరం నుండి పర్ష నాయక్ తండ వరకు సీసీ రోడ్డుతో పాటు డ్రైనేజీ నిర్మాణం సెంటర్ లైటింగ్స్ లకు 10 కోట్ల రూపాయలు, ముగ్దంపురం రాజ పల్లె వరకు సెంట్రల్ లైటింగ్ డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణానికి 8 కోట్ల రూపాయలు, తో అభివృద్ధి పనులు చేస్తున్నామని జీవోలు టెండర్లు సైతం పూర్తయి పనులు కొనసాగుతున్నాయని ఇది ప్రజలు గమనిస్తున్నారని అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తప్పుడు జీవోలు తెచ్చి ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టారు తప్ప ఏ ఒక్క పని చేయలేదని దుయ్యబట్టారు. ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించి హడావుడిగా ప్రారంభించారే తప్ప అందులో ఎలాంటి మిషనరీ కానీ పనులకు సంబంధించిన బిల్లులు గాని చెల్లించలేదని మా ప్రభుత్వం వచ్చిన తర్వాతనే బిల్లులు చెల్లించి మరో 150 కోట్ల రూపాయలతో కాలేజీకి నర్సింగ్ కాలేజీకి ముఖ్యమంత్రి చే శిలాఫలకం వేయించామని, 9 కోట్ల రూపాయలతో ఆసుపత్రిలో మిషనరీని తెప్పించుటకు ముఖ్యమంత్రి ఆమోదం తెచ్చామని అన్నారు.

# మోడీ గిఫ్ట్ కార్యక్రమం విజయవంతం



**మేడిపల్లి జనవరి 9 (ప్రజా జ్యోతి ):** కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో విద్యార్థుల విద్యాభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా కేంద్ర మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన “మోడీ గిఫ్ట్ కార్యక్రమమం ప్రజల నుండి విశేష స్పందనను పొందుతోంది. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువులో వెనుకబడకుండా, వారి విద్యా ప్రయాణానికి బలమైన తోడ్పాటు అందించాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మేడిపల్లి మండలంలోని వల్లంపల్లి, కల్వకోట, కొండాపూర్,మేడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. దూర ప్రాంతాల నుంచి పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు ప్రయాణ ఇబ్బందులు తొలగించి, సమయాన్ని ఆదా చేస్తూ చదువుపై మరింత దృష్టి పెట్టే అవకాశం కల్పించడమే ఈ కార్యక్రమమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉంది. పేదరికం విద్యకు అడ్డంకి కాకూడదన్న దృఢ సంకల్పంతోనే ప్రధాని నరేంద్ర మోడీ గారి మార్గదర్శకత్వంలో, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గారు వారి జన్మదినం సందర్భంగా ‘మోడీ గిఫ్ట్ వంటి వినూత్న కార్యక్రమాలను తీసుకొచ్చారు” అని అన్నారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి పేద విద్యార్థికి విద్యలో సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తోందని డాక్టర్ వికాస్ గారు తెలిపారు. విద్యార్థులు సైకిళ్ల ద్వారా పాఠశాలలకు సురక్షితంగా, సులభంగా చేరుకోవడంతో పాటు, చదువులో మరింత మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు.అలాగే, ప్రజాహిత కార్యక్రమాల ద్వారా విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే దేశాభివృద్ధికి పునాదని ఆయన స్పష్టం చేశారు. “మోడీ గిఫ్ట్ కార్యక్రమం విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే ఒక చారిత్రక కార్యక్రమంగా నిలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ దశరథ రెడ్డి, మేడిపల్లి మండల అధ్యక్షుడు సురేష్, భీమారం మండల అధ్యక్షుడు శివ కుమార్, మండల ఉప అధ్యక్షులు రమేష్, వల్లంపల్లి గ్రామ సర్పంచ్ భూమేష్ , కొండాపూర్ సర్పంచ్ సంజన శ్రీనివాస్, ఉప సర్పంచ్ రమ్య గోపి, మాజీ మండల అధ్యక్షుడు ముంజ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లక్ష్మరాజం, సీనియర్ నాయకులు ఎస్ ఎన్ రెడ్డి, జలపతి రెడ్డి, మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మధు, శాఖ అధ్యక్షులు బోయినపల్లి ఆనంద్ రావు, ప్రిన్సిపాల్ సత్తార్?ఖీ, ఎంఇఓ ఆకుల లక్ష్మనారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఆయా గ్రామాల వార్డు సభ్యులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వాటర్ ఫ్రిడ్జ్ ప్రారంభించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**వర్ధన్నపేట, జనవరి 9, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద దాతల సహకారంతో ప్రజలకోసం ఏర్పాటు చేసిన నూతన వాటర్ ఫ్రిడ్జిని ప్రారంభించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, గ్రామ అభివృద్ధి కోసం దాతల నుంచి సహకారం తీసుకొని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య,ఉపసర్పంచ్ బొచ్చు జ్యోతి యాదగిరి,వర్ధన్నపేట ఇంచార్జ్ చింతల యాదగిరి, మాజీ జడ్పీటీసీ మార్గం భిక్షపతి,మాజీ ఎంపీపీ అప్పారావు,కార్యదర్శి రామారావు, గ్రామ మాజీ సర్పంచ్ తుల్లా కుమారస్వామి,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.